ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 25, ఫిబ్రవరి 2026 16 పేజీలు



# •పేదల ఇండ్లపై• బుల్డోజర్లు



- తెల్లవారుజామునే ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టిన అధికారులు..
- వందల ఇండ్లు నేలమట్టం చేసిన 2వేల మంది పోలీసులు రెవెన్యూ అధికారులు
- తొలుత మీడియాని అనుమతించని పోలీసులు
- రాష్ట్రవ్యాప్తంగా చర్చానీయాంశంగా మారిన భూదాన్ భూముల ఆక్రమణ...

ప్రభాతవార్త ప్రతినిధి ఖమ్మం

2లో

వారంతా నిరుపేదలు... రెక్కాడితే గాని డొక్కాడని పేదలు వారు... ఎక్కడెక్కడి నుండో బతుకు తెరువుకు ఖమ్మం వచ్చిన వారు.. నివసించడానికి చిన్న గూడు లేక ఎవరో చెప్పిన మాయ మాటలు నమ్మి వారికి తులమో ఫలమో అప్పజెప్పి ఆ ప్రాంతంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు.. గత ఎనిమిది సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో జీవిస్తున్నారు. తొలినాలలో పాకలు వేసుకున్నారు. ఆ తర్వాత రేకుల షెడ్డులుగా మార్చుకున్నారు, ఆ తరువాత పక్కా భవనాలు నిర్మించుకున్నారు.. పాకలు వేసుకున్న నాటినుండి ఆ ప్రాంతంలో విధి స్తంభాలు రావడం, రోడ్ల నిర్మాణాలు జరగడం, విద్యుత్ మీటర్లు ఇవ్వడం చక చక జరిగి పోయాయి. ఇక తమకు ఏమీ కాదనే ధైర్యంతో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పక్క భవనాలను నిర్మించుకుంటున్నారు.

## ఎన్నికల్లో ఎన్ని "కలలో"



# జారె నెత్తిపై హామీల భారం

నాల్గు వేల కుటుంబాల చూపు మీవైపే

2లో

పేట మున్సిపాలిటీ కోర్కెలు తీరాలంటే శ్రమించాలి.. గ్రామ కంఠం భూముల కోసం న్యాయపోరాటం అనివార్యం.. ఇంటిగ్రేటెడ్ పాఠశాల అనుక్షణం గుర్తుండాల్సిందే పట్టణం యూనిట్‌గా మురుగునీటి పారుదల సాధించాలి..

అశ్వారావుపేట/ప్రభాతవార్త : అశ్వారావుపేట మున్సిపాలిటీ పీఠంపై జూపల్లి దంపతులు ఎగరేసిన విజయపతాక సన్నివేశం నల్లేరుపై నడక కాలేదు. అహోరాత్రులూ ఎంఎల్ఏ జారె ఆదినారాయణ పడ్డ కష్టం నాణానికి ఓవైపు పార్శ్వం కాగా.,మరో పక్క గడచిన మూడు దశాబ్దాలుగా రమేష్‌బాబు సాధించిన నిష్కల్మష ప్రజాభిమానం., వెరసి ఈ చారిత్రక ఘట్టానికి కుంకుమ తిలకం దిద్ది పవిత్ర నగరపాలనను ఆ దంపతుల చేతికందించడం అనిర్వచనీయ అనుభూతి. దాదాపు ప్రతీ ఇంట్లో సంబరాలు చేసుకున్నారు. ఈ పండుగ మనసొంతమనే భావన చాలామందిలో కనిపించింది. జూపల్లి దంపతులను మున్సిపాలిటీ సాదరంగా తన అక్కున చేర్చుకుంది. విజయోత్సవాలు ముగిశాయి. ఘన విజయం సాధించిన వారంతా సంబరాలు చేసుకుని సొక్కిపోతే.,ఓటమి చవి చూసిన వారు మనస్తాపాన్నుంచి బయటపడి సాధారణ స్థితికి వచ్చేసి భవిష్యత్తు గురించి ఆలోచించడం మొదలెట్టారు.

## అంతర్జాతీయ స్థాయి నేరస్తుల ముఠా అరెస్ట్..



పోలీసుల అదుపులో 14 మంది.. రూ549 కోట్ల రూపాయల సైబర్ క్రైమ్... విలేకరులతో ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్...

సత్తుపల్లి, ప్రభాతవార్త ఈజీగా డబ్బు సంపాదించి విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి విదేశీ నేరస్తులతో చేతులు కలిపి పల్లె వాసులతోపాటు, పట్టణవాసులను సైతం బురిడీ కొట్టించి వివిధ రూపాల్లో కోట్లాది రూపాయలు కాజేసిన సైబర్ నేరస్తుల ముఠా పోలీసులకు చిక్కింది.

3లో

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం



- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షల నిర్వహణ
- పరీక్షలకు హాజరుకానున్న 35, 188 మంది విద్యార్థులు
- జిల్లాలో66 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్, మరో ఐదు సిట్టింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు..
- జిరాక్స్ సెంటర్లు మూసివేత.. పరీక్షకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

2లో

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 24, ప్రభాత వార్త: నేటి నుంచి జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, రేపటి నుంచి సెకండ్ ఇయర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు మొత్తం 35,188 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షలు ప్రశాంతంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు.ఫస్ట్ ఇయర్ 17,467 మంది విద్యార్థులు, సెకండ్ ఇయర్ 15,721 మంది విద్యార్థులు ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకానున్నారు.





# పేదల ఇండ్లపై బుల్డోజర్లు

**మొదటిపేజీ తరువాయి**

దర్జాగా వారి వారి పనులు చేసుకుంటూ పిల్లలను చదివించుకుంటున్నారు కానీ మంగళవారం రాత్రి వారి ఆశలు ఆవిరైపోతాయని ఊహించలేదు వారు కన్న కలలు చెదిరిపోతాయని అనుకోలేదు తెల్లవారు జామున వేల మంది పోలీసులు వందలాది వాహనాల తో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు.. వెంటనే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని పోలీసులు హుకుం జారీ చేశారు. పెద్దపెద్ద మైకులలో పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.మహిళా పోలీసులతో మహిళలను ఇంటి నుండి గెంటివేశారు. పురుష పోలీసులు ఇంట్లో ఉన్న సామాన్లను రోడ్లపైకి విసిరేశారు. అప్పటికే అక్కడికి చేరుకున్న బుల్డోజర్లు, జెసిబిలు ఇండ్లను కూల్చడం ప్రారంభించాయి. పసిబిడ్డలతో చిన్నారి పిల్లలతో ఏడుస్తూ ఇండ్లను వదిలిన మహిళల రోదనలతో ఆ ప్రాంతం దగ్గర వెళ్ళింది పాలకులపై చివాట్లు, పెడబొబ్బలు పెడుతూ శాపనార్థాలు పెడుతూ మహిళలు రోదించారు. ఇది ఎక్కడి న్యాయం అంటూ నిలదీశారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించా రు. రేవంత్ కు ఓటేస్తే ఇదే నా ప్రతిఫలం అని ప్రశ్నించారు.. ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 147,148,149 లలో భూదాన్ భూములు 62.07 ఎకరాలు ఉన్నవి .వీటిలో దాదాపు 30 ఎకరాల స్థలంలో పది సంవత్సరాల క్రితం నిరుపేదలు యూ సీసీ ఆర్ ఎం ఎల్ అనే పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేశారు. మొదట్లో 10 20 మంది పేదలు వచ్చి గుడిసెలు వేసుకోగా తర్వాత ఆ సంఖ్య దాదాపు 800 కు చేరింది.ఆ తర్వాత గుడిసెలను కాలక్రమేనా రేకుల షెడ్లుగా మార్చుకున్నారు. అనంతరం పక్కా భవనాలు నిర్మించారు కొందరైతే లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రెండు అంతస్తులు భవనాలను నిర్మించారు. ఎలాంటి హక్కులు లేకుండా తమను ప్రభుత్వం ఏమీ చేయలేదనే ఉద్దేశంతో వారు భవనాలను నిర్మించుకొని నివసిస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో రెవెన్యూ అధికారులు అనేకమార్లు ఈ స్థలాలను ఖాళీ చేయాలని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వాటిని పట్టించుకోలేదు. ఆ ప్రాంతానికి నూతన కలెక్టరేట్ రావడం భూముల ధరలు విపరీతంగా పెరగడం తో ప్రభుత్వం ఈ ఆక్రమణలపై ఉక్కు పాదం మోపేలా చర్యలు తీసుకుంది. దీంతో మంగళవారం తెల్లవారుజామున ఖమ్మం వరంగల్, నల్గొండ కు చెందిన సుమారు 2000 మంది పోలీసులు 400 మంది రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఖాళీ చేయించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారుల సహకారంతో ఆ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు పోలీసు బందోబస్తును అడుగడుగున ఏర్పాటు చేశారు. ఆక్రమణదారుల నుండి ఎలాంటి ప్రతిఘటన చర్యలు లేకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు, అయితే వారి గుడిసెలు వేసుకొనెలా ప్రోత్సహించిన ఒక పార్టీకి చెందిన వారిని పోలీసులు ముందుగానే అరెస్టు చేసినట్లు తెలిసింది. వందలాది ట్రాక్టర్లను, ఆటోలను పోలీసులు ఏర్పాటు చేశారు. ఆక్రమణ దారులు ఎవరికి వారే సొంత వాహనాలను తీసుకువచ్చి వారి సామాన్లను భద్రంగా తీసుకువెళ్లారు. అక్కడ ఖాళీ చేయించిన వారి కొరకు ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్,కృష్ణ ఫంక్షన్ హాల్,భక్త రామదాసు కళాక్షేత్రాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. వారికి మంచినీటి సౌకర్యం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనా లను కూడా ఏర్పాటు చేశారు.ఈ కూల్చివేత కార్యక్రమం లో ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, పలువురు రెవిన్యూ ,పోలీస్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**

విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు చేపట్టి నట్లు అధికారులు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 66 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ఫ్యాన్లు, సరైన వెలుతురు ఇదేవిధంగా చర్యలు చేపట్టారు. పరీక్ష సెంటర్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల కోసం ప్రతి కేంద్రం సమీపంలో హెల్త్ సెంటర్‌ను అందుబాటులో ఉంచారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంచారు. అనవసర గుంపులు, పరీక్ష కేంద్రాల వద్ద సభలు, సమావేశాలు ర్యాలీలు వంటివి లేకుండా పోలీసు లు నిషేధం విధించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా కొనసాగించనున్నారు. సిబ్బంది నియామకం పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు ప్రతి పరీక్ష కేంద్రంలో తగిన సంఖ్యలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఐదు సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేశారు. మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటు న్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

### గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి:

విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని అధికారులు సూచించారు. హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని, పరీక్ష నిబంధనలు పాటించాలని కోరారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్ లను మూసివేయనున్నారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు విద్యార్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మొత్తంగా జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహిం చేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని ఇంటర్ విద్యాశాఖ అధికారి కె రవి బాబు తెలిపారు.

### విద్యార్థులకు సహకరించండి :

పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు సరైన సమయంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతుంటే అటువంటి విద్యార్థులకు ప్రజలు సహకారం అందించి మానవత్వం చాటుకోవాల్సిన అవసరం ఉంది. ఎవరైనా విద్యార్థులు పరీక్ష సెంటర్ కు రావడానికి ఇబ్బందులు పడుతుంటే అటువంటి వారిని గుర్తించి తక్షణమే వారిని పరీక్ష రాసే సెంటర్ కు డ్రాప్ చేయడం వల్ల వారి భవిష్యత్తుకు సహకారం అందించిన వారు అవుతారు. పరీక్ష రాసే ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని "ప్రభాతవార్త" ఆకాంక్షిస్తూ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్.

అకాల వర్షం...

# నేలకొరిగిన రైతుల ఆశలు..

### వేల ఎకరాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న పైర్లు...

### కల్లాల్లో తడిచిన మిర్చి.. అయోమయంలో రైతన్నలు..

### ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు..

**కొణిజర్ల ఫిబ్రవరి 24 ప్రభాత వార్త :** పట్టెడన్నం కోసం రైతన్నలు కోటి ఆశలతో ముందడుగు వేసి చెమటోడ్చి మరీ రెక్కలరిగేలా కష్టం చేసి పంటలు పండించి చేతికొచ్చేలోపే.. అకాల యముడిలా" అకాల వర్షం రూపంలో అర్ధరాత్రి కురిసిన వరుణుడి ప్రతాపనికి కొణిజర్ల మండలంలో వేల ఎకరాల్లో మొక్కజొన్న పైర్లు ఎక్కడికక్కడ చాప చుట్టినట్లు నెలకొరి గడంతో రైతన్నలు అయోమయంలో పడి వేదన పడుతున్న దుస్థితి నేడు నెలకొన్నది. వివరాల్లోకి వెళ్తే అకాల వర్షానికి మండల పరిధిలో పల్లిపాడు, దుద్దిపూడి, చిన్నమునగాల, కొత్త కాచారం, కొండవనమాల, రెడ్డిగూడెం, పెద్దగోపతి, తదితర గ్రామాల్లో సుమారు ఒక్కో గ్రామంలో వందల ఎకరాల్లో, రైతులు వేసిన మొక్కజొన్న పైర్లు దెబ్బతిని నెలకొరిగడంతో పాటు అక్కడక్కడ కల్లాల్లో ఎండబోసిన మిర్చి తడిచిముద్దయింది.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా కురిసిన వర్షాలకు, పూర్తి స్థాయిలో పంటలు దెబ్బతిని నష్టపోతూనే ఉన్నామని, ఈ సారైనా చివరి పాల కంకుల దశకు వచ్చిన మొక్కజొన్న పంట చేతికొచ్చి అప్పుల కష్టం తీరి కాస్త సేదతీరుదామనేలోపే, ఇట్టి పంటలపై అకాల వర్షం రూపంలో వరుణుడు కురిసి చూపిన ప్రతాపానికి మొక్కజొన్న పైరంతా చాపచుట్టినట్లు నేలాకొరగడంతో అయోమ యంతో, దిక్కు తోచని దుర్భర స్థితిలోనికి వెళ్లి, ఆశలపంటలన్నీ నెలకొరి గాయని ఆవేదన చెందుతూ.. గతంలో కూడా అతిగా కురిసిన వర్షాలకు పెసర, ప్రత్తి పంటలు పూర్తి స్థాయిలో నష్టపోయినప్పుడు కూడా సంబం దించిన అధికారులు ప్రభుత్వ పరిహారం కోసం పంట నష్ట సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపినా కూడా ఇట్టి నష్ట పరిహారం నేటికీ ఇవ్వకపో వడం దురదృష్టమని తెలుపుతూ ఈ సారైనా ప్రభుత్వం పెద్దమనసు చేసుకొని నష్టపోయిన ప్రతీ మొక్కజొన్న రైతులు, కౌలు రైతులకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని పలువురు రైతులు వేడుకొంటున్నారు. ఇట్టి విషయంపై తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాతా సుధాకర్, కొత్త కాచారం రైతులలు కలిసి స్థానిక వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే ఎమ్మెల్యే వీడియో ఫోన్లో మాట్లాడి నెలకొరిగిన మొక్కజొన్న చేనును పరిశీలించి, వివరాలు తెలుసుకొని, అధైర్యపడొద్దు, ప్రభుత్వం తరుపున రైతులకు తగిన న్యాయం జరిగేలా ఆదుకుంటామని ధైర్యం చెప్పినారు. ఇట్టి వర్షానికి మొక్కజొన్న పంట నష్టం జరిగిన కొన్ని గ్రామాల పంట పొలాలకు స్థానిక మండల వ్యవసాయ అధికారి బాలాజీ మంగళవారం స్వయంగా వెళ్లి, పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇంకా రెండురోజులు వర్షాలు పడే అవకాశం ఉందని,వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ రైతులు ప్రమత్తంగా ఉండాలని కోరినారు.

### ఎన్నికల్లో ఎన్ని "కలలో"

# జారె నెత్తిపై హామీల భారం

**మొదటిపేజీ తరువాయి**

ప్రతీ ఎన్నికలోనూ ఇది మామూలే. ఐతే ఒకరకంగా చూస్తే ఓడినవారు ధన్యులనే చెప్పాలి. ఎందుకంటే గెలిచిన వారి భుజాలపై ఇప్పుడు బరువు బాధ్యతలు చెప్పలేనన్ని తిష్ఠవేసుక్కూర్చున్నాయి. నెలా రెండు నెల్లు ఆగుతారు. ఇక ఆపై ప్రతిపక్షాల సూటిపోటి మాటలు మొదలైపోతాయి. అది వారి ధర్మం కూడా. ఇచ్చినంత తేలిగ్గా హామీలను తెచ్చి చేతుల్లో పోయడం ఎవరివల్లా కాదు.

అవన్నీ అమలు కావాలంటే చాలా శ్రమించాల్సి ఉంటుంది. నిద్రలో ఉలిక్కిపడి లేచేలా చేస్తాయా ఎన్నికల హామీలు. ఇక్కడ నెగ్గింది "స్టార్ రమేష్". తనకు వీటిని అధిగమించడం అంత కష్టమేమీ కాదనే అభిప్రాయాలే మున్సిపాలిటీనిండా ఉన్నాయి. ఇదిగో ఇదే ఇబ్బంది. కోటి ఆశలు పెట్టుకున్నవారిని సంతృప్తిపరచడం అంత సులభం కాదు. ఈ సూత్రం మనింట్లో కూడా మనకు వర్తిస్తుంది. కుటుంబ యజమానిమీద "హెవీ ఎక్స్‌పెక్టేషన్స్" ఉన్నప్పుడు ప్రతీ చిన్నలోపాన్నీ ఎత్తి చూపుతారు. 99 చేసి ఏకారణంచేతో ఒక్కదాన్ని పూర్తిచేయకుంటే దాన్నే భూతద్దంలో చూస్తారు. కాబట్టి ప్రజలకు ఇచ్చిన మాట ని నిలబెట్టుకోవడానికి జూపల్లి దంపతులకు సహకరించాల్సింది ముందుగా రెవెన్యూ మంత్రి పొంగులేటి.,ఆ తర్వాత రాజధానితో నేరుగా సంబంధాలు నెరిపే అవకాశమున్న ఎంఎల్ఎ జారె. ఐతే మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఏ హామీ ఎలా ఉన్నప్పటికీ.,ప్రతీ పేద కుటుంబంతో పెనవేసుకుని వారిలో కోటి ఆశలు రేపిన హామీలు ప్రధానంగా "మూడు" ఉన్నాయి. వాటి విషయంలో ఎంఎల్ఎ చాలా శ్రమించాల్సి ఉంటుంది. అవేంటో చర్చిద్దాం.

## 4వేల కుటుంబాలు మీవైపు చూస్తాయి

గడచిన మూడు దశాబ్దాలకాలానికి పైగా నిరుపేదలకు నిలువ నీడలేదు. ఈ నేపథ్యంలో గాదెరాజు ఎస్టేట్స్(ఇది ప్రభుత్వం 2000లో స్వాధీనపరచుకుంది) లో దాదాపు నాల్గువేల కుటుంబాలకు జిప్లస్‌త్రీ భవన నిర్మాణ పద్ధతిలో ఇళ్ళు నిర్మించి ఇస్తామంటే మున్సిపాలిటీ పరిధిలోని పేదలు మురిసిపోయారు . ఆశలు పెంచుకున్నారు. ఈ యజ్ఞం పూర్తిచేయడం అంత తేలిక కాదు. రెండెకరాల ప్రభుత్వ భూమి మాత్రం చేతిలో సిద్ధంగా ఉంది. ఐతే అంత పెద్ద భవన సముదాయ నిర్మాణానికి నిధుల సమీకరణ సవాల్ కాకుండా పలుకుబడిని ఉపయోగించాలి. సరే నిధులు వచ్చాయే అనుకుందాం.,నిర్మాణాలు సజావుగా సాగాయే అనుకుందాం.,లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి. పార్టీల కతీతంగా పేదలందరినీ ఆదరిస్తామని హామీ ఇచ్చారు. మాట తప్పరాదు. ప్రతీ పేదా ఇందులో తలదాచుకోవాలి. దిగాక వచ్చే అవరోధాలెన్నో అవేమీ చెప్పిరావు. కాబట్టి ఈ అమలుకి చాలా నిబద్ధత కావాలి. అన్నది అన్నట్లుగా చేసి చూపిస్తే ఈ పుణ్యం మీతరతరాలకు మిగులుతుంది.

## గ్రామ కంతం భూముల క్రమబద్ధీకరణ

పట్టణంలో గ్రామ కంతం భూముల్లో ఇళ్ళు కట్టుకుని దశాబ్దాల కాలంగా నివసించే పేదకుటుంబాలకు రికార్డు హక్కులు లేక అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యని పరిష్కరిస్తామని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ఐతే ఇందులో అనేక సాంకేతిక అవరోధాలున్నాయి. ప్రత్యేకించి తెలంగాణా రాష్ట్రంలో ఎవరూ ఎక్కడా ఇంతకుమునుపు ఈ సమస్యని పరిష్కరించే ప్రయత్నం చేయలేదు. ఐతే పొరుగన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం కొందరు పౌరుల న్యాయపోరాట ఫలితంగా అక్కడ గ్రామకంతం భూములకు నేరుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లకు సావకాశం చిక్కింది. 2015 సంవత్సరం ముందు దాకా అక్కడా ఇలాంటి అవస్థలే ఉండగా.,

సాగడపు విజయలక్ష్మి అనే ఒకావిడ ఎపి ప్రభుత్వాన్ని పార్టీచేసి.,గ్రామకంతం లోని తన నివాస గృహానికి రికార్డు దక్కేలా చూడాలని రిట్‌పిటిషన్ నెంబర్: 9093/2015 ద్వారా కోర్టుని విజ్ఞప్తి చేయగా.,దీనితో పాటు బయ్యు మహదేవశాస్త్రి వర్సెస్ ఎపి (2020) ఈ రెండు కేసుల్లో ఎపి హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. గ్రామ కంతం భూములపై రెవెన్యూకి గానీ.,లేదా గ్రామ పంచాయతీలకు గానీ ఎలాంటి హక్కులూ లేవని ఎవరైతే ఈ స్థలాలను అనుభవిస్తున్నారో వారికి సర్వ హక్కులూ కల్పించడమే కాకుండా వాళ్ళు అవసరాల నిమిత్తం అమ్ముకుంటే రిజిస్ట్రేషన్లు చేయాలని ఆదేశించిన మీదట అక్కడ అది అమలవుతున్నది. తెలంగాణా భూభాగంలోనూ అవసరమైతే అశ్వారావుపేట మున్సిపల్ ప్రజాప్రతినిధులు ఈ సైటేషన్ల ప్రాతిపదికన న్యాయపోరాటం చేసి పేదలకిచ్చిన మాట నిలబెట్టుకోవాల్సి ఉంటుంది. అలానే ఇంటిగ్రేటెడ్ పాఠశాల, పట్టణం యూనిట్‌గా డ్రెయినేజ్ వ్యవస్థ ఈరెండు హామీలూ చాలా ప్రధానం. ప్రతీ ఒక్కరి చూపూ ఇప్పటిదాకా ప్రస్తావించిన అంవాలమీదనే ఉన్నది. తత్తిమా చిన్నచిన్నవంటే వంద ఉంటాయి. అవి లెక్కలోవి కావు. కానీ ఈ ప్రధానమైన వాటిమీదనే ఎంఎల్ఎ జారె ఆదినారాయణ కష్టపడి సాధించాలి. ఆయనకు ఆ పట్టుదల ఉన్నదనే అంతా అనుకుంటున్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయరనే ధీమా కూడా అందరిలో ఉన్నది.

# అంతర్జాతీయ స్థాయి నేరస్తుల ముఠా అరెస్ట్

**పోలీసుల అదుపులో 14 మంది**

**రూ549 కోట్ల రూపాయల సైబర్ క్రైమ్**

**విలేకరులతో ఏసిపి**

**వసుంధర యాదవ్ ఐపిఎస్**



**సత్తుపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

ఈజీగా డబ్బు సంపాదించి విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి విదేశీ నేరస్తులతో చేతులు కలిపి పల్లె వాసులతోపాటు, పట్టణవాసులను సైతం బురిడీ కొట్టించి వివిధ రూపాల్లో కోట్లాది రూపాయలు కాజేసిన సైబర్ నేరస్తుల ముఠా పోలీసులకు చిక్కింది. సైబర్ నేరాలకు పాల్పడ్డ ప్రధాన నిందితులు పోలీసులు విచారణలో వెల్లడించిన విషయాలు బిత్తర పోయే విధంగా వెలుగు చూశాయి. ప్రశాంత వాతావరణనికి నిలయమైన సత్తుపల్లి ప్రాంతం నేడు విదేశీ కరెన్సీ కోట్ల రూపాయల కొల్లగొట్టిన సైబర్ నేరస్తుల ముఠా పేరుతో మరోసారి చరిత్రకు ఎక్కక తప్పలేదు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో మంగళవారం కల్లూరు ఏసిపి వసుంధర యాదవ ఐపిఎస్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. సైబర్ నేరానికి మోసపోయిన ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్తుపల్లి బస్టాండ్ లో సోమవారం సాయంత్రం పోలీసులకు చిక్కిన దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికి చెందిన అడపా రామ వెంకట చరణ్ చౌదరి అదుపులోకి తీసుకొని విచారించగా సైబర్ నేరానికి సంబంధించిన కోట్లాది రూపాయల స్కామ్ ని పోలీసులకు ఈ విధంగా వివరించాడు. దమ్మపేట మండలం ముష్టిబండ కు చెందిన ఉడతనేని వికాస్ చౌదరి, అతని భార్య బొప్పన నాగ ప్రియ 2020 సంవత్సరం నుండి హైదరాబాద్ కేంద్రంగా విదేశాల్లోని కొంతమంది వ్యక్తులతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని ఆన్లైన్ గేమింగ్ ,బెట్టింగులు, ఆడి, కాల్ సెంటర్ల ద్వారా నడుపుతూ మన దేశంలోనే పౌరులకు ఫోన్లు చేస్తూ అధిక లాభాలు ఆశ చూపి స్టాక్ మార్కెట్లో నందు ట్రేడింగ్ గేమింగ్ బెట్టింగు ఓటిపి ఫ్రాడ్ లో మ్యాట్రిమోనీ పేర్లతో ఫోన్లు చేసి మోసపూరిత మాటలతోటి వారిని నమ్మించి టెలిగ్రామ్ గ్రూపులకు యాడ్ చేస్తూ వారికి వివిధ రకాలైన లింకులు పంపి క్యూఆర్ కోడ్ లో పంపి వారి బ్యాంక్ అకౌంట్ లో ఉన్న కోట్లాది రూపాయలు వివిధ మార్గాల ద్వారా కా చేశారని విచారణలో చరణ్ చౌదరి ద్వారా తెలిసిందని వెల్లడించారు. అంతేగాక స్టాక్ మార్కెట్ ద్వారా ట్రేడింగ్ చేస్తున్నామని అలాగే గ్రిప్టో కరెన్సీ కూడా ట్రేడింగ్ చేస్తున్నామని అందుకుగాను తమకు పలు బ్యాంక్ అకౌంట్లో అవసరం ఉందని కొంతమంది వ్యక్తులు ద్వారా పలు బ్యాంకుల్లో కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేయించి వారికి నెలకి జీతం 50 వేల తో పాటు ప్రతి కరెంటు అకౌంట్ ఓపెన్ చేస్తే రూ20,000 రూపాయలు, అకౌంట్ ఓపెన్ చేసిన వ్యక్తికి పదివేల రూపాయలు చొప్పున ఇచ్చేవారని వెల్లడించారు. ఈ విధంగా తన ద్వారా మొత్తం 22 మంది వ్యక్తుల నుండి అకౌంట్లు ఓపెన్ చేయించి వారికి ఎకౌంటుకు పదివేలు చొప్పున ఇచ్చి తాను 20 వేల రూపాయలు కమిషన్ను ఉడతనేని వికాస్ చౌదరి, అతని భార్య బొప్పన నాగ ప్రియ వద్దనుండి తీసుకునే వాడినని పోలీసులు ముందు చరణ్ చౌదరి ఒప్పుకున్నాడు అని ఏసీబీ వసుంధర యాదవ్ వివరించారు. చరణ్ విచారణలోచెప్పిన 22 మందిలో 12 మందిని సోమవారం రాత్రి అదుపులోకి తీసుకున్నామని ఏసిపి వివరించారు. సైబర్ క్రైమ్ ద్వారా వచ్చిన నేరపు సొత్తును వీరి ఏజెంట్లు ద్వారా తెరిపించిన బ్యాంక్ అకౌంట్ లోకి బదలాయించే వారిని, తర్వాత ఇట్టి సొమ్మును కొన్ని కరెంటు అకౌంట్ లోకి మార్చి చివరగా తమ పర్సనల్ అకౌంట్ లోకి వాటి డబ్బులు చేర్చి యూఎస్ డాలర్, క్రిప్టో కరెన్సీ రూపం లోకి మార్చుకున్నారు. వీరికి సహకరించిన పలువురు వ్యక్తుల అకౌంట్స్ను గుర్తించడం జరుగుతున్నదని, ఈ దిగువ తెలిపిన 14 మందిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కి పంపినట్లు ఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు. ఉడతనేని వికాస్ చౌదరి , అడప రామ వెంకట చరణ్ చౌదరి, అడపాసూర్య వెంకట తరుణ్, ఇలా సారపు అనిరుద్, పోట్రు వంశీ, పోట్రు చైతన్య సాయి, దోసపాటి నవీన్ ,నల్లబోతుల భవాని సత్య శేఖర్, కాపుగంటి జోగేంద్ర శేషు, దేవుళ్ళ వేణు, మామిడి చెట్టి సాయికుమార్, పఠాన్ ఇమ్రాన్ ఖాన్, ఉప్పతల గోపి, దోప్పల వెంకటేశులను అరెస్టు చేశారు. బొప్పన నాగ ప్రియ, ఇస్లావత్తు లక్ష్మీ ౖ కళ్యాణ్, సేలం వేణుగోపాలరావు, లతోపాటు 8 మంది పరార్ లో ఉన్నట్టు వారిని కూడా త్వరలో అదుపులోకి తీసుకుంటామని ఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు. సమావేశంలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, ఎస్సై ప్రదీప్ కుమార్ ఉన్నారు.




## ఘోర రోడ్డు ప్రమాదం

**మహిళా మృతి... ఇద్దరికీ తీవ్ర గాయాలు...**

**లక్ష్మీ ౖదేవిపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



ఆటో...ద్విచక్ర వాహనం ప్రమాదంలో ఓ మహిళ మృతి.. ఇద్దరికీ గాయాలు... లక్ష్మీ ౖదేవి పల్లి మండలం లోని రేగళ్ల క్రాస్ రోడ్ సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో టేకులపల్లి మండలం శంభుని గూడెం గ్రామానికి చెందిన సక్కుబాయి 50ఏజ్.. మృతి చెందగా ద్విచక్ర వాహనదారుడు నవీన్ కుమార్ ఆటో డ్రైవర్ల బుచ్చిబాబు కు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది ఎందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. శంభుని గూడెం గ్రామానికి చెందిన సక్కుబాయి సోములగూడెం గ్రామం తమ బంధువుల ఇంటికి వచ్చి తిరిగి సొంత గ్రామానికి ఆటోలో ఇంటికి వెళుతుంది. రేగళ్ల క్రాస్ రోడ్ సమీపంలో డివైడర్ పక్కనుండి ద్విచక్ర వాహనదారుడు నవీన్ కుమార్ వెళుతుండగా అదే క్రమంలో ఆటో సైతం పక్కపక్కనే వెళ్తుండడంతో ఈ ప్రమాదం జరిగిందన్నట్టుగా సమాచారం. ఈ ప్రమాదంలో సక్కుబాయి కి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో మార్గం మధ్యలో చనిపోయింది. నవీన్ కుమార్ కు కాలు విరిగి హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు. ఆటో డ్రైవర్ బుచ్చిబాబుకు సైతం గాయాలైనయ్ వీరికి చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆకస్మిక గుండెపోటుతో వ్యక్తి మృతి

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:**



ఉపాధి హామీ కూలి పనికి వెళుతూ ఆకస్మికంగా సంభవించిన గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన అన్నపురెడ్డిపల్లి మండలంలో మంగళవారం నెలకొంది. రాజాపురం గ్రామానికి చెందిన శనగారపు పుల్లయ్య (55). గ్రామంలో చర్చి పాస్టర్ గా కొనసాగుతూ... రోజువారి కూలిపనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని. కొన్ని రోజులుగా భార్యతో కలిసి ఉపాధి హామీ పథకం పనులకు వెళ్తున్నాడని. అదే క్రమంలో ఉపాధి హామీ పనికి వెళుతూ బహిర్భూమి వెళ్లి. అకస్మికంగా వచ్చిన గుండెపోటుతో మృతి చెందాడని. గ్రామస్తులు తెలిపారు. పుల్లయ్య హఠాత్తు మరణంవార్తతో కుటుంబ సభ్యులు శోకస్తులాయ్యారు. పలువురు గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## ఫోక్స్ యాక్ట్ ప్రకారం వ్యక్తికీ 20 ఏళ్ళు జైలు శిక్ష

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

ఫోక్స్ యాక్ట్ ప్రకారం 20 ఏళ్ళు కఠిన కారాగార శిక్ష విధిస్తు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జి) ఎస్.సరిత మంగళ వారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... పాల్వంచ మండలం జగన్నాథ పురం గ్రామము కు చెందిన మైనర్ బాలిక తండ్రి తన ఫిర్యాదులో 2022 జూన్ 4 న పాల్వంచ రూరల్ పోలీసు వారికి ఇచ్చిన ఫిర్యాదులో తన మైనర్ కుమార్తె(17) పాల్వంచ లోని నేతాజీ కాలేజీలో ఇంటర్ పూర్తి చేసిందని, జూన్ 4 న సర్టిఫికెట్లు కాలేజీ నుండి తెచ్చుకుంటానని వెళ్ళిందని, కాలేజీ కి వెళ్ళి విచారించగా పాల్వంచ మండలం రంగాపురం నివాసి ఆటో డ్రైవర్ మాలోత్ దుర్గా ప్రసాద్ తో చనువు గా ఉంటుందని తన స్నేహితులు తెలిపారని సాయంత్రం వరకు చూసినా రానందున, పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఎం. శ్రీనివాస్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి పాల్వంచ డీఎస్పీ టి.సత్యనారాయణ దర్యాప్తులో మాలోత్ దుర్గా ప్రసాద్ ఈ అత్యాచారానికి పాల్పడినాడని విచారణలో తెలిసింది. అనంతరం దర్యాప్తు ఆధారంగా అప్పటి పాల్వంచ డిఎస్పి ఎన్ . వెంకటేశ్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించారు. కోర్టు లో వాదోపవాదాలు విన్న అనంతరం మలోత్ దుర్గా ప్రసాద్ పై నేరం రుజువు అయినది. కోర్టు తీర్పు సెక్షన్ 6 ఫోక్స్ యాక్ట్ ప్రకారం 20 ఏళ్ళు కఠిన కారాగార శిక్ష , రు.5000 జరిమానా, సెక్షన్ భారత శిక్షా స్మృతి 366(ఏ) ప్రకారం 10 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష , రూ. 5000 మొత్తం రూ.10,000 చెల్లించని యెడల ఆరు నెలల కఠిన కారాగార శిక్ష , అన్ని శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మీ నిర్వహించారు. లీగల్ సపోర్ట్ ఆఫీసర్ భరోసా సెంటర్ జి.శిరీష,కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య ,కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్ వీరభద్రం, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. పి.వేణు లు సహకరించారు.

## 80 వేలతో ఉచిత చేతి పంపు ఏర్పాటు

**సిడిఎ కార్యదర్శి ఏఐసీసీ**

**రాష్ట్ర అధ్యక్షుడు రెవ ఎనోష్ కుమార్**

**కొణిజర్ల, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త :**

మండల పరిధిలో బస్వాపురం గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 80 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన ఉచిత మంచినీటి చేతిపంపును మంగళవారం వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైకేల్ వైజర్, సిడిఏ కార్యదర్శి, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిఏ కార్యదర్శి ఏనోశ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని బస్వాపురం గ్రామస్తులు తెలియజేయటం జరిగిందన్నారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా 80 వేల రూపాయల విలువగల ఉచిత చేతి పంపును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు వారిని పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎఐసిసి నాయకులు మెషెక్, వర్ధన్, జీవన్ కుమార్ లు పాల్గొన్నారు.



## బర్లగూడెం లో ఉపాధి పనులను తనిఖీ చేసిన సర్పంచ్ కిషన్

**కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం బర్లగూడెం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో నిర్వహిస్తుఉన్నపాధి హామీ పథకం పనులను సర్పంచ్మాలోత్ కిషన్, పంచాయతీ కార్యదర్శి అజ్మీర రాంబాబు తనిఖీ చేశారు.ఈ సం దర్భంగా క్షేత్రస్థాయిలో కూలీలు చేస్తున్న పనులు, ప్రగతి, కూలీల హాజరు శాతం ను పర్యవేక్షి ంచారు.ఉపాధి పథకమును పేదలు, కూలీలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.చేసే పనిని బట్టే ప్రభుత్వం వారికి తగిన వేతనం చెల్లిస్తుందని స్పష్టం చేశారు.కష్టపడి పనిచేసి తగిన వేతనం పొందాలని తద్వారా జీవనభృతిని, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవాలని సూ చించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీ లు, ముఠామేస్త్రిలు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రెడ్ క్రాస్ సొసైటీ సేవలు మరింత విస్తృతం

– అధునాతన పరికరాన్ని అవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హాస్పిటల్ సేవలను విస్తృతపరుస్తూ రూ.9.25 లక్షల విలువైన అధునాతనమైన పరికరమును జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అందజేసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తలసేమియా. సికిల్సెల్ ఎనిమియా వ్యాధి గ్రస్తులకు ఈ పరికరం ఉపయోగపడనుందని, హెచ్ఐవి, హైపటైటిస్‌బి, హైపటైటిస్‌సి తదితర రక్త పరీక్షలను త్వరితగతిన ఫలితాలను అందజేస్తుందని తెలిపారు. గిరిజన సంక్షేమం కొరకు, మారుమూల గిరిజన గ్రామాలలో వైద్యసేవలను మెరుగుపరచాలని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు వైద్యశాఖ వారి సహకారంతో మారుమూల గిరిజన ప్రాంతంలో అంధత్వ నివారణ కొరకు కంటి చూపు తగ్గిన వారికి పరీక్షలు చేసి ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరాలు నిర్వహించాలని, కేన్సర్ వ్యాధి నివారణ కొరకు వైద్య శిబిరాలు నిర్వహించాలని, తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా పేషెంట్ ల సంక్షేమం కొరకు రక్తదాన శిబిరాలను నిర్వహించాలని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అభినందిస్తూ.. విస్తృత పరచాలని కోరారు. జిల్లా కలెక్టర్ సలహాలు, సహకారానికి డా.ఎస్. ఎల్.కాంతారావు ఐఆర్సిఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఐటిడిఎ పీవో బి. రాహుల్, అడిషనల్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ డి. వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఏఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్, తహశీల్దార్ డి. వెంకటేశ్వర్లు పాల్గొనగా, రెడ్ క్రాస్ సభ్యులు డా. ఎస్.ఎల్.కాతారావు రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్, వై. సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, గోళ్ళ భూపతిరావు, డా.వి. కామేశ్వరరావు, పి. దేశప్ప, బి.హరిశ్చంద్ర నాయక్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టుకు ఖండన



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ఢిల్లీలోని యూత్ కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టును కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకురాలు పర్ణశాల మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ్మ మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు అరెస్టు చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నిరసన తెలపపడం ప్రజల హక్కు అని అటువంటి హక్కులను అణిచివేయడం తగదని ఆమె అన్నారు ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వాలు కాపాడాలని ఆమె హితవు పలికారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తెల్లం హరికృష్ణ సవలమ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి పథకంలో సవరణలను వెంటనే వెనక్కి తీసుకోవాలి



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం లో కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన సవరణలను వెంటనే నిలిపివేయాలని పర్ణశాల గ్రామపంచాయతీ ఉపాది హామీ పథకం సామాజిక తనిఖి గ్రామసభ లో గ్రామ పంచాయతీ ప్రజలు డిమాండ్ చేశారు ఈ సందర్బంగా ఉపాధి హామీ అధికారిని ఏ పి ఓ సుకన్యకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం సర్పంచ్ భాగే ఖాదర్ బాబు అధ్యక్షతన జరిగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలో గ్రామ పటేల్ కొమరం దామోదర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం అత్యంత బాధాకరమని అన్నారు ఆనాటి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం చేసి జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఆ పథకానికి పెట్టగా ఆ పేరును ప్రస్తుత బిజెపి నాయకత్వంలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం తొలగించి జాతిపితను అవమానం చేసిందని అన్నారు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటాగా ఉన్న 90 శాతాన్ని తగ్గించి 60 శాతంగా మార్చిందని 10 శాతంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ వాటాన్ని 40 శాతానికి పెంచిందని దీంతో ఇప్పటికే ఆర్థిక లోటుతో సతమతమవుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై తీవ్ర ఆర్థిక భారం పడనుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకంలో తన వాటా నిధులను తగ్గించుకోవడం తద్వారా గ్రామాలలో జరిగే పనులు సంఖ్యను తగ్గించడం బట్టి చూస్తుంటే భవిష్యత్తులో గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేసే యోచనలో ఉన్నట్లు అనుమానాలు కలుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం సవరణ ప్రకారం గ్రామ పంచాయతీకి కేవలం ఒక ఆర్థిక సంవత్సరంలో 20 పనులు నిర్దేశించబడ్డాయని ఈ పనులు పూర్తి చేస్తేనే కొత్త పనులు మంజూరు కి అవకాశం ఉంటున్నట్లు అధికారులు చెబుతున్నారని ఇదే పద్ధతి కొనసాగితే ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ పనులు అనంతరం మిగిలిన కాళీ రోజులలో ఉపాధి హామీ పథకంలో గ్రామాలలో ప్రజలకు పూర్తిస్థాయిలో కూలి పనులు కల్పించడం సాధ్యపడేదిగా లేదని అన్నారు గ్రామపంచాయతీ సర్పంచులు గ్రామపంచాయతీల ప్రజలు సామాజిక తనిఖీ కోసం నిర్వహిస్తున్న గ్రామసభలు కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకంలో నూతనంగా సవరించిన సవరణలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాలు ఇస్తూ తీర్మానాలు చేసి ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు పంపాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పిసా కార్యదర్శి వాగే రాజేశ్వరి వార్డు సభ్యులు పూనెం కవిత మట్ట సమ్మక్క గుగులోతు ఉమామహేశ్వరి వాగే అల్లేష్ మడకం లక్షి ్మ, గ్రామ పంచాయతీ ప్రజలు గోసంగి కిరణ్, సకినం. సంజీవరావు వాగే శ్యాంకుమార్ బాడిసె మహాలక్ష్మి సకినం రోషిని తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యారంగ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని



టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం మండల పరిధిలోని ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో శాఖ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పండిట్ పోస్టులను అప్డేట్ చేసి సిఆర్టి డైలీ వర్కర్లను రెగ్యులర్ చేయాలని అనేకసార్లు అధికారులకు సంబంధిత శాఖ మంత్రికి తెలియజేసిన ప్రభుత్వం పట్టించుకోలేదని దీనిలో భాగంగానే రేపటినుండి రెండో దశ పోరాట కార్యక్రమాలు అధికారులకు వినతి పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు సమస్యల పరిష్కారం కొరకు ఈనెల భద్రాచలం ఐటిడిఏ ఎదుట మార్చి 10న కమిషనర్ కార్యాలయం హైదరాబాద్ ఎదుట టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సోమశేఖర్ మండల ప్రధాన కార్యదర్శి బి రవి అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రామచంద్ కౌన్సిలర్ లక్ష్మయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ళ కమ్యూనిస్ట్ మహాసభని జయప్రదం చేయండి

**- సీపీఐఎంఎల్ న్యూడెమోక్రీ పోస్టర్ ఆవిష్కరణ**

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** ఈ నెల 27న హైదరాబాద్‌లో జరిగే సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పోస్టర్లను భద్రాచలంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్ ) డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ భారతదేశం ఒక అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ అని, దీనిని కూల్చివేసి నూతన వ్యవస్థ ఏర్పాటు చేయడం కోసం విప్లవ పందా మార్గం లో కమ్యూనిస్ట్ నాయకులు అందరూ కలిసి నూతన నాయకత్వం ఏర్పాటు చేసుకోవడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పెద్ద గోని ఆదిలక్షి ్మ, డివిజన్ కార్యదర్శి కప్పల సూర్యకాంతం, కోట నాగమణి పాల్గొన్నారు.

## దివ్యాంగులకు 150 రోజుల పని దినాలు కల్పించేలా ఎంపీడీవోలను ఆదేశించాలి

**- ఐటీడీఏ పీవో బి.రాల్‌కు వినతిపత్రం అందజేసిన**

**దివ్యాంగుల ఉపాధి సంఘం**

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** జాతీయ ఉపాధి హామీ పథకంలో



దివ్యాంగులకు 150 రోజుల పని దినాలు కల్పించేలా ఎంపీడీవోలను ఆదేశించాలని కోరుతూ సోమవారం భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్‌ను భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఊటుకూరి సాయిరాం ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు జాతీయ ఉపాధి హామీ పథకంలో సకలాంగులతో పాటు దివ్యాంగులకు కూడా 150 రోజుల పని దినాలు కల్పించాలని, కానీ భద్రాచలం డివిజన్లో ఈ పథకంపై దివ్యాంగులకు పూర్తిస్థాయిలో జాబ్ కార్డులు మంజూరు చేయకపోవడంతో దీని మీద అధికారులు స్పందించకపోవడంతో కొద్ది మంది మాత్రమే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. 150 రోజుల పని దినాలు కల్పించే విధంగా ఎంపీడీవోలను గ్రామపంచాయతీ సర్పంచ్‌లను ఆదేశించాలని కోరారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు కిష్టొ శ్రీనివాసరావు చైతన్య ఆనంద్ బుద్ధా శీను రామ రుద్రయ్య సత్తిబాబు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కుల హత్య సిగ్గుచేటు

**- పీవోడబ్ల్యు డివిజన్ అధ్యక్షులు కోట నాగమణి**

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా నాగర్ కర్నూల్ జిల్లా తాండూర్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో రజక కులస్థుల కుటుంబంతో పాటు ఐదు నెలల పసికందును కాళ్లతో తన్ని, గొంతు నులిమి కుల హత్య సిగ్గుచేటుప్రగతిశీల మహిళ సంఘం డివిజన్ అధ్యక్షులు కోట నాగమణి అన్నారు. భద్రాచలంలో మంగళవారం పాయం రాజమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐదు నెలల పసికందును కాళ్ళతో తన్ని, గొంతునులిమి చంపడం చాలా దారుణం అని, సభ్య సమాజం తలదించుకునే సంఘటన అని, అగ్రకుల రెడ్డి దొరలను ఇప్పటికీ పోలీసులు అరెస్టు చేయకుండా కొమ్ముకాయడం చాలా బాధకరమన్నారు. దైవ దర్శనం కోసం వచ్చిన చాకలి కుటుంబంను చిత్రహింసలకు గురి చేసి పసికందును చంపినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైతం హంతకులకే మద్దతిస్తున్నారని, ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే హంతకులని అరెస్టు చేసి న్యాయ విచారణ వేగంగా జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యు నాయకురాలు కమల రాజమ్మ రమణ సుజాత పాల్గొన్నారు.



# తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగు మట్ల భూములు స్వాధీనం

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ఆక్రమణదారుల సామాగ్రి అంబేద్కర్ భవనంలో భద్రపర్చాం

వెలుగుమట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టడాల తొలగింపుపై మీడియా సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :



తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెలుగు మట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టడాల తొలగింపుపై లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావుతో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 1953 లో కలవల రాజా రామారావు సర్వే నెంబర్ 147, 148,149 లో 31 ఎకరాల 7 గుంటల భూమి భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు. భూ దాన్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని గమనించిన ఖమ్మం అర్బన్ తహసిల్దార్ 2019 లో ఆక్రమణలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారని తెలిపారు. ఖమ్మం అర్బన్ తహసిల్దార్ జారీ చేసిన నోటీసులను హైకోర్టులో చాలెంజ్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారని, హైకోర్టు తహసిల్దార్ కు భూదాన్ భూముల అంశంలో జ్యూరిస్డిక్షన్ సరిపోదని తెలుపుతూ తహసిల్దార్ ఆర్డర్ పై స్టే ఇస్తూ పిటిషన్ దారులు ఎట్టి పరిస్థితుల్లో కూడా భూదాన్ భూమి స్వభావాన్ని మార్చడానికి వీలులేదని తెలుపుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. కొర్లపాటి పరమేశ్వరి మరో 9 మంది పిటిషన్ దారులు కలిసి 2023 లో భూదాన్ భూములలో నిర్మించిన నిర్మాణాలను తొలగించకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్ దాఖలు చేశారని, దీనిపై హైకోర్టు స్పందిస్తూ కోర్టుకు సమర్పించిన పట్టా వివరాలు సరిగ్గా లేవని, భూదాన్ భూములలో పేదలు ఇండ్లు నిర్మించుకున్నట్లు దరఖాస్తు సమర్పించారని, పిటిషన్ దారులకు సంబంధించిన నిర్మాణాలను తొలగించవద్దని, నిర్మాణాలు లేకుండా మిగిలి ఉన్న భూమిలో ఎటువంటి కొత్త నిర్మాణాలు చేపట్టవద్దని స్టేటస్ కో జారీ చేసిందని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞా బోర్డు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టిందని, జనవరి 17, 2026 నాడు సంబంధిత పిటిషన్ దారులకు ఎటువంటి కేటాయింపులు చేయలేదని, 5 ఎకరాలు కేజీబీవీ పాఠశాలకు, 5 ఎకరాలు మోడల్ స్కూల్ కోసం మాత్రమే కేటాయింపులు చేసినట్లు తేల్చిందని అన్నారు. భూదాన్ భూములలో నివసిస్తున్న 308 ఆక్రమణదారులకు వెంటనే ఖాళీ చేయాలని జనవరి 17, 2026 న తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు నోటీసులు జారీ చేసిందని అన్నారు. వెలుగుమట్లలో కొంతమంది ఆక్రమణదారులు 2014 లో తమకు అలాట్మెంట్ వచ్చినట్లు కాగితాలు చూపిస్తున్నారని, రికార్డుల పరిశీలనలో ఎటువంటి అలాట్మెంట్ చేయలేదని తేలిందని తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఖమ్మం జిల్లా కలెక్టర్ కు సర్వే నెంబర్ 147, 148, 149 లో 2023లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు రిట్ పిటిషనర్ ఆవుల శిరీష సంబంధించిన నిర్మాణాలు మినహాయించి మిగిలిన భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పోలీస్ అధికారుల సహాయంతో వెలుగుమట్ల భూదాన్ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం, హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసిన వారి నిర్మాణాలు మినహాయించి మిగిలిన అక్రమ నిర్మాణాలను తొలగింపు చేశామని అన్నారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో ఎవరికి ఎటువంటి అలాట్మెంట్ ప్రభుత్వం చేయలేదని , ప్రభుత్వం ఏకపక్షంగా పేదల ఇండ్ల నిర్మాణాలు కూల్చి వేస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్తలలో వాస్తవం లేదని, పలు మార్లు రికార్డులు పరిశీలించి విచారణ చేసిన తర్వాత తెలంగాణ భూదాన్ బోర్డు ఆదేశాల మేరకు నేడు ఆక్రమణల తొలగింపు చేపట్టామని అన్నారు. గత నెల 17 నాడు తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆక్రమణదారులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసిందని, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోమని తెలిపినందున, తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూ దాన్ భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడానికి నేడు చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. అట్టి భూములలో కేజీబీవీ, ఆదర్శ పాఠశాల నిర్మాణానికి సంబంధించి కేటాయించిన 10 ఎకరాలు కాకుండా ఎటువంటి కేటాయింపులు చేయలేదని, ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనం మాత్రమే చేసుకుందని, ఈ భూమి భవిష్యత్తులో ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు వినియోగించడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం నిరాశ్రయులైన వారికి కమ్మవారి సంఘంలో తాత్కాలిక వసతి ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ అన్నారు. భూదాన్ భూముల ఆక్రమణదారుల సామాగ్రి భద్రంగా అంబేద్కర్ భవనంలో స్టోర్ చేశామని, సంబంధిత ప్రజలు ఎక్కడికి ఆ సామాగ్రి తరలించాలంటే అక్కడికి తరలించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావు మాట్లాడుతూ.. భూ దాన్ భూముల కేటాయింపు సంబంధించి ప్రజల నుంచి కొంతమంది అక్రమంగా డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులకు ఉన్న పలు సందేహాలకు సమాధానాలు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# బుధాన్ భూమి నిర్వాసితుల కూల్చివేతలపై ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్ర ఆగ్రహం

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :



బుధాన్ భూమి నిర్వాసితుల గుడిసెలను అక్రమంగా కూల్చివేస్తున్న ప్రభుత్వ చర్యలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్ సి తాతా మధు సూదన్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం బాధితులను పరామర్శించేందుకు తాతా మధుసూదన్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి బయలుదేరగా ఖమ్మం పోలీసులు అక్రమంగా అడ్డుకుని అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ చర్య ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా బీఆర్ఎస్ పార్టీ ఖండించింది. అరెస్టు సందర్భంగా బుధాన్ భూమి నిర్వాసితుల "దగ్గరికి వెళ్తే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుంది" అని పోలీసులు చెప్పడం పై ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "పేదల గుడిసెలు కూల్చివేయడం లా అండ్ ఆర్డర్ సమస్య కాదా? వారిని పరామర్శించేందుకు వెళ్తేనే సమస్య అవుతుందా?" అని ప్రశ్నించారు. తనను ఎవరి ఆదేశాల మేరకు అడ్డుకుంటున్నారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , పార్టీ నాయకులు మెట్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణ మారుమోగేలా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరంకుశ కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలి, పోలీసుల దౌర్జన్యం నశించాలి, దొంగల రాజ్యం - దోపిడీ రాజ్యం కూలాలి, నివాసాలను కోల్పోయిన నిరుపేదలను వెంటనే ఆదుకోవాలి, కూల్చివేతలను వెంటనే నిలిపివేయాలని నినాదాలు చేశారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి



కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు తక్షణ ప్రత్యామ్నాయ నివాసాలు కల్పించాలని, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు , రోజువారీ కూలి పనులు చేసుకునే కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన కొనసాగుతున్నంత వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. "నిరుపేదల గుడిసెలు కూల్చే ఈ దోపిడీ పాలనకు ముగింపు పలికే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది" అని హెచ్చరించారు. నివాసాలు కోల్పోయిన ప్రతి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, ప్రభుత్వ అన్యాయ విధానాలపై పోరాటం మరింత తీవ్రం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాతా మధుసూదన్ వెంట నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్ కుమార్, ఆర్ జె సి కృష్ణ, ఉప్పల వెంకటరమణ, తాజుద్దీన్, కొల్లు పద్మ, రూరల్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, లకావత్ గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, కార్పొరేటర్లు మక్బూల్, తోట రామారావు, దండా జ్యోతి రెడ్డి, కూరాకుల వల్ల రాజు, మాటేటి నాగేశ్వరరావు, పార్టీ ముఖ్య నాయకులు బత్తుల మురళి, ఉబ్బలపల్లి నిరోషా, ముత్యాల వెంకట అప్పారావు, ఎర్ర అప్పారావు, సుగుణ రావు, భాష బోయిన వీరన్న, పగడాల నరేందర్, బలుసు మురళి కృష్ణ, చుంచు విజయ్, షేక్ సద్దాం, ఎలమద్ది రవి, లింగన్న బోయిన సతీష్, మాటేటి కిరణ్, కంచర్ల దయాకర్, మహమ్మద్ రఫీ, వీరేందర్, షకీనా, మాధవి, ఉస్మాన్, మునఫ్, వెంకట్, ఆర్ఎంపుల వీరభద్రం, శీను, మరియు తదితర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేత

# కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం

ఈ సంఘటను తీవ్రంగా ఖండిస్తున్నా

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:






ఖమ్మం వెలుగుమట్ల పరిధిలో ఉన్న 60 ఎకరాల భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివసిస్తున్న సుమారు 600 పేద కుటుంబాలపై వేలాది మంది పోలీసులతో దాడి చేసి, జేసీబీల సహాయంతో గుడిసెలను కూల్చివేయడం అమానుషం, అతిక్రూరంగా ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచే చర్య అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా అక్కడే నివసిస్తూ తమకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ఈ విధంగా ప్రతాపం చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. హైకోర్టు స్టే పేరుతో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు స్వయంగా మంత్రి తుమ్మల ఆదేశాలతో రంగంలోకి దిగి పోలీస్ బలగాలను మోహరించి గుడిసెలు కూల్చివేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. భూదాన్ భూములపై ఎప్పటినుంచో కన్నేసిన జిల్లా మంత్రి తుమ్మల సన్నిహితులు రియల్ ఎస్టేట్ వారు ఎప్పటి నుంచో వాటిని ఆక్రమించుకునేందుకు ప్రణాళిక తో పావులు కదుపుతూ మంగళవారం తెల్లవారుజామునే భారీ పోలీస్ బలగాలతో పేదల ఇళ్లను ఖాళీ చేయించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఇళ్లు కూల్చివేసి నిరాశ్రయులను రోడ్డుపైకి నెట్టివేయడం మానవత్వాన్ని మరిచిన చర్యగా వారు అభివర్ణించారు. బీఆర్ఎస్ పార్టీ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నదని మాజీ శాసనసభ్యుడిగా, మాజీ జిల్లా మంత్రిగా ప్రజల తరపున అండగా తాను నిలుస్తూ న్యాయపరంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అధికారం ఉందని పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని విర్రవీగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెప్పక తప్పదని స్పష్టం చేశారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేసి, అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

### పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?..

### భూదాన్ భూముల్లో ప్రభుత్వ చర్యను ఖండించిన ఎంపీ రవిచంద్ర

ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చి వేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండిచారు. అక్కడ నివాసముంటున్న సుమారు 600 పేద కుటుంబాలపై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారు జామున్నే దాడి చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్భాలు పలికే కాంగ్రెస్ నేతలు.. పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడి అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.



# సీఎం కప్ పోటీల్లో జిల్లాకు 54 పతకాలు

**- సీఎం కప్ విజయాలు జిల్లాకు గర్వకారణం**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు సాధించిన విజయాలు జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీలలో జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాలలో ప్రతిభ కనబరచి మొత్తం 54 పతకాలు సాధించడం విశేషమని అన్నారు . ఈ సందర్భంగా మంగళవారం ఐడీఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పతక విజేతలను అభినందించి, వారి కృషిని ప్రశంసించారు. క్రీడాకారులు సాధించిన 15 బంగారు, 19 వెండి, 20 కాంస్య పతకాలు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని తెలిపారు. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగంలోనే 31 పతకాలు సాధించడం జిల్లాలో క్రీడా అభివృద్ధి దిశగా సానుకూల పరిణామమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన యువ క్రీడాకారులు కూడా సమానంగా ప్రతిభ చాటుకోవడం అభినందనీయమని, క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందుతాయని కలెక్టర్ అన్నారు . క్రీడలు విద్యతో పాటు సమాన ప్రాధాన్యత పొందాలని, పాఠశాల స్థాయిలోనే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. క్రీడాకారుల విజయాలలో కోచ్‌లు, శిక్షకులు, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారుల సహకారం ప్రశంసనీయమని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా జిల్లా క్రీడాకారులు రాణించేలా అవసరమైన శిక్షణ, మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి యం. పరంధామ రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, కొమరారం వెంకటనారాయణ (ఏఎస్ఓ, ట్రైబల్ వెల్ఫేర్), బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, టైక్వాండో సెక్రటరీ రమేష్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటరామిరెడ్డి, మంజిలాల్ (పీడీ), నాగలక్ష్మి మ్మ (పీడీ), చైతన్య (పీడీ), వాసు, నాగేందర్, నాగరాజు, మాలికార్జున్, గిరిప్రసాద్, కావేటి రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.




# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి...

**- గరీబ్ పేట పంచాయతీలో వైద్య శిబిరం...**

**- ప్రారంభించిన సర్పంచ్ పూసం దివ్య తేజ**

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



పంచాయతీలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి డ్రైనేజీలను శుభ్రం చేయించడంతో పాటు ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహనా కల్పిస్తున్నామని గరీబ్పేట సర్పంచ్ పూసం దివ్య తేజ అన్నారు. పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గరీబుపేట ఉప ఆరోగ్య కేంద్రం ఏరియాలో మంగళవారం పంచాయతీ కార్యాలయం లో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. టీబి క్షయ నిర్మూలన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీబి, హెచ్ఐవి, ఎయిడ్స్, హెపటైటిస్ బిసిఎస్ టి ఐ 1097 ఎస్ఎస్కె సర్వీసెస్ మీద అవగాహన గ్రామస్తులందరికీ కల్పించడం జరిగినది. టీబీ పరీక్షలు, హెచ్ఐవి పరీక్షలు, సిఫ్లిస్ పరీక్షలు, బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డీబోయిన వెంకన్న, కార్యదర్శి రోహిణి, సబ్ సెంటర్ ఇన్చార్జి డాక్టర్ రాజేశ్వరి, ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాసరావు, టీవీ సూపర్వైజర్ రఫీ, ఎస్ఎస్కె మేనేజర్ ప్రియాంక, బిందు, దేవి, రాజమణి, భవాని, వైద్య సిబ్బంది సిస్టర్ లక్ష్మి మ్మ, ఆశా కార్యకర్తలు గాయత్రి, నాగలక్ష్మి మ్మ పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరాన్ని బైకాని ఉపేందర్, యూత్ కాంగ్రెస్ లీడర్ రాము లు ఏర్పాటు చేసారు.



# 44 వ డివిజన్ సమస్యలు పరిష్కరించాలి: పొనిశెట్టి

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్,పాల్వంచ పట్టణం లోని 44 వ డివిజన్ లో గల శ్రీనగర్ కాలనీ, గాంధీ నగర్ కాలనీ ల లోని చాల ప్రాంతలలో గత కొంతకాలంగా సమస్యల వలయంలో చిక్కుకున్నాయని, అధికారులు పరిష్కరించాలని జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు కోరారు. చెత్త సక్రమంగా తొలగించడం లేదని, డ్రైనేజీ కాలువలు మూసుకుపోయి దుర్వాసనలు వస్తున్నాయని, డ్రైనేజి కాలువలు శుభ్రం చెయ్యడం లేదన్నారు. అనేక చోట్ల వీధి లైట్లు పనిచేయడం లేదు,తక్షణమే వాటిని మరమత్తు చెయ్యాలి లేని యడల వాటి స్థానం లో కొత్తవి ఏర్పాటు చెయ్యాలని, తాగునీటి సరఫరా సక్రమంగా లేదు కొన్ని బజారుల్లో గత పది రోజుల నుండి తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందన్నారు. 44 వ డివిజన్ లో గాంధీ నగర్ లో మున్సిపల్ స్థలం ఉన్నది అట్టి స్థలం ఆక్రమణకు గురిఅవుతుంది కనుక ఆ స్థలం లో మున్సిపల్ స్థలం అని బోర్డు పెట్టాలని, దోమలు విపరీతంగా పెరిగి



పోయినాయి కనుక దోమల నివారణ తక్షణమే చేపట్టాలని, ఈ డివిజన్ లోని అన్ని డ్రైయిన్ ల ఇరువైపుల చెట్లను తొలగించి,బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. ఈ పై సమస్యల వలన చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉందని, సంబంధిత అధికారులను తక్షణం పంపించి సమస్యలను పరిశీలించి, వెంటనే పరిష్కరించవలసిందిగా 44వ డివిజన్ ప్రజల తరఫున కోరారు. ఈ కార్యక్రమం లో లింగగిరి వెంకట్రామయ్య,చింతల చెర్వు శేఖర్,కొత్తపల్లి విజయ్ ,గార్లపాటి కిరణ్, బానోత్ బాలాజీ,జర్పుల లాలు,బానోత్ రోషన్ లు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

**- కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**

**పాల్వంచ టౌన్,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కొత్వాల విమలాదేవి కోరారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత పాల్వంచ 46వ డివిజన్ నుండి కార్పొరేటర్‌గా ఎన్నికైన కొత్వాల విమలాదేవిని మంగళవారం మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువా, పుష్పగుచ్ఛం, స్వీట్లతో ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల విమలాదేవి మాట్లాడుతూ మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సాహకాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే కుటుంబం మరియు సమాజం అభివృద్ధి చెందుతాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మెప్మా చంద్రశేఖర్ బాబు,కమ్యూనిటీ ఆర్గనైజర్స్ జే.శాంతకుమారి, వి.నాగమణి,బి.సరితా,అమ్మ దీవెన పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు పి.ప్రవళిక, స్వరూప,నాగమణి,సునీతా, సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర మహిళా సదస్సును జయప్రదం చెయండి

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కీనేని సత్యనారాయణ**

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
ఈనెల 28వ తేదీన హైదరాబాద్ లో జరుగు ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర మహిళా సదస్సును జయప్రదం చేయాలని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కీనేని సత్యనారాయణ కోరారు. మంగళవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ ఇచ్చిన పిలుపులో భాగంగా బ్లాక్ కోట్స్ ఫర్ బ్లూ రెవల్యూషన్ మహిళా న్యాయవాదుల హక్కులు,సమస్యలు,భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని, మహిళ న్యాయవాదులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన,సామాజిక,ఆర్థిక సమస్యలపై నిరంతర పోరాటం చేయడమే కాకుండా,ప్రత్యేకంగా అట్టడుగు వర్గాల న్యాయవాదులను విద్య ద్వారా మాత్రమే విముక్తి చేయాలనే లక్ష్యంతో 365 రోజులు ఆన్లైన్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జ్ (జేసీజే),అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (ఆప్) తదితర పోటీ




పరీక్షలకు సిద్ధమవుతున్న న్యాయవాదులకు నిరంతరంగా అందిస్తున్న ఏకైక న్యాయవాద సంస్థ ఐ.ఎల్.పీ.ఏ నిలుస్తోందని.మహాత్మా జ్యోతిబా ఫూలే,బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆధారంగా చేసుకొని,సమానత్వం,న్యాయం,సామాజిక చైతన్యాన్ని లక్ష్యంగా పెట్టుకొని మహిళ న్యాయవాదుల మధ్య అవగాహన పెంచుతూ,వృత్తిలో వెనుకబడిన వర్గాలకు దిశానిర్దేశం చేసే ఈ రాష్ట్ర మహిళా మహాసభను అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ సభ్యులు పోసాని రాధాకృష్ణ, జే.గోపికృష్ణ, యెర్రా కామేష్, ఎర్రపాటి కృష్ణ, ఉట్ల రాజేశ్వరరావు, అంబటి రమేష్, రమేష్, సమంత్ పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన కలెక్టర్...

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సీఎంకప్ సెకండ్



ఎడిషన్ లో 2 పతకాలు సాధించిన ఉషు క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో వుషు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రఘు, కోశాధికారి భీమరాజ్, శిక్షకులు రమేష్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి, మాస్టర్ పరిపూర్ణ చారీ, వుషు అథ్లెట్లు, కోచ్‌లను అభినందించారు. భావన 45 కేజీ సబ్ జూనియర్ , అక్షి త్ 42 కేజీ జూనియర్ లో పతకాలు సాధించారు.

# దక్షిణ మధ్య రైల్వే లోనే మధిర డివిజన్ ఉంచాలి

## - దశల వారి ఉద్యమ పోరాటానికి సిద్ధం

## - అధికారులకు వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు

**మధిర ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**



దక్షి ణ మధ్య రైల్వే పరిధిలోనే మధిర డివిజన్ రైల్వే స్టేషన్ కొనసాగించాలని కోరుతూ సిపిఎం పార్టీ రైల్వే అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి మధిర డివిజన్ ను కలపడం వలన ఈ ప్రాంత ప్రయాణికులకు తీవ్ర అన్యాయం జరగనున్నదని ఉద్యోగ వర్గాలకు కూడా నష్టం జరగనుందని తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కొనసాగుతున్న మధిర రైల్వే స్టేషన్ ప్రస్తుతం విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న కొత్త రైల్వే జోన్ లో కలపడం వలన మధిర ప్రాంత రైలు ప్రయాణికుల సమస్యలను పరిష్కారానికి తీవ్ర విఘాతం ఏర్పడుతుందని అన్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణం చేసే ఈ స్టేషన్ ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల నిరక్ష ్యప్లు వైఖరితో ఇప్పటికే పరిష్కారం కానీ అనేక సమస్యలు నెలకొన్నాయని రైలు రాకపోకల విషయంలో మధిర స్టేషన్ నిరక్ష్యాన్లికి గురైందని అన్నారు. మధిర కేంద్రం చారిత్రాత్మకమైన ప్రాంతంతో పాటు ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కలిగిన ముఖ్య పట్టణంగా ఉన్నదని దీనికి సమీపంలో నెమలి జమలాపురం వంటి పుణ్యక్షేత్రాలు విరాజిల్లుతున్నాయని అన్నారు. విశాఖ జోన్ పరిధిలో విజయవాడ డివిజన్ కు అనుసంధానం చేస్తున్న క్రమంలో మధిర రైల్వే ప్రయాణికులకు అవసరమైన మేరకు రైళ్ల నిలుపుదల ప్రక్రియలో నష్టం జరుగుతుందని, తద్వారా ఇప్పటివరకు దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానంగా ఉన్న మధిర స్టేషన్ భవిష్యత్తులో అలంకారప్రాయంగా మారనున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంత ప్రజలు సమిష్టిగా ఈ అంశంపై దృష్టి సారించి మధిర ప్రాంతం జరుగుతున్న అన్యాయంపై గుంతేత్తాల్సిన అవసరం ఉన్నదని మడుపల్లి గోపాలరావు అన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను మేధావులను ఈ ప్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలను ఐక్యం చేసి సమస్య పరిష్కారం కోసం కార్యచరణను రూపొందిస్తున్నామని అవసరమైతే ఉద్యమ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని మడుపల్లి తెలిపారు. మధిర రైల్వే స్టేషన్ను ఎప్పటి వలే సికింద్రాబాద్లోని సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోనే ఉంచాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, పట్టణ, మండల కార్యదర్శులు పడకండి మురళి, మందా సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామకృష్ణ, తేలప్రోలు రాధాకృష్ణ, జి.వెంకటేశ్వర్లు మేరీ కృష్ణకుమారి మల్లికార్జున్ జ్యోతి పాల్గొన్నారు.




# రైతులను నిండా ముంచిన అకాల వర్షం

## - రైతులను కోలుకోలేని దెబ్బతీస్తున్న అకాల వర్షాలు

## - లక్షల్లో అప్పుల పాలు అవుతున్న రైతులు

**బోనకల్, ప్రభాతవార్త:**



మండలంలో సోమవారం రాత్రి భారీ ఎత్తున వచ్చిన గాలిదుమారంతో కూడిన అకాల వర్షం రైతులను నిలువునా ముంచింది. మామిడి, మొక్కజొన్న రైతులను కోలుకోకుండా చేసింది. తూటికుంట్ల. లక్షీ ్మపురం. గార్లపాడు. రామాపురం. ఆర్లపాడు. నారాయణపురం. పెద్ద బీరవల్లి.పలు గ్రామాల్లో వందల ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది.గ్రామాల్లో ఈసారి అధిక మొత్తంలో సాగు చేసిన మొక్కజొన్న మరో నెలలో చేతికి రానున్న తరుణంలో అకాల వర్షం రైతులను పూర్తిగా నష్ట పరిచింది,అసలే గతంలో తీవ్ర వర్షాలతో పత్తి పంట పూర్తిగా దెబ్బతినడంతో మొక్కజొన్న పంట మంచి దిగుబడి సాధించి ఆ కష్టాలు తీరుస్తుందని ఇప్పటివరకు ఆనందపడ్డ రైతుల ఆశలు అడియాశలయ్యాయి, దిక్కుతోచనిస్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# భూదాన్ భూముల్లో ఉన్న పేదలకు న్యాయం చేయాలి

## - తాత మధు అరెస్టు అక్రమం

## - విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు

**మధిర ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**




ఖమ్మంలోని వినోబా నగర్ లో ఉన్న భూదాన్ భూములలో నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని పరిశీలించేందుకు వెళ్తున్న జిల్లా అధ్యక్షుడు తాతామదును అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు.మంగళవారం సాయంత్రం స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు బొగ్గుల భాస్కర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ, తెలంగాణలో ఉన్న ప్రజా ప్రభుత్వం పేద ప్రజల పట్ల వ్యవహరిస్తున్న నిరక్ష ్య విధానానికి భూదాన్ భూముల వ్యవహారమే నిదర్శనం అని అన్నారు. దానం చేసిన భూముల్లో పేదల నివసించడం ఎలా తప్పు అవుతుందని పదేళ్లుగా ఆ ప్రాంతంలో నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేద ప్రజల ఇళ్లను పోలీసుల బలగాలతో అధికార యంత్రాంగం తొలగించే చర్యలు చేపట్టడం దుర్మార్గమని అన్నారు. ఈ వ్యవహారంపై స్థానిక ప్రజాప్రతినిధిగా ప్రతిపక్ష పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఆ ప్రాంతానికి వెళ్లే క్రమంలో ఎమ్మెల్సీ తాతా మధును పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకొని తరలించడం ప్రజాస్వామ్య విలువలకు గొడ్డలి పెట్టు అని వారు తీవ్రంగా విమర్శించారు. తక్షణమే అరెస్టు చేసిన మధును విడుదల చేయాలని భూదాన్ భూముల్లో నివాసముంటున్న పేద ప్రజలకు న్యాయం చేకూర్చేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారుమాజీ సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్, మహాదేవపురం సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్, కొఠారి రాఘవరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, కోన నరేందర్, అబ్బూరి రామన్, వంగవీడు మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే ఇంటర్ వార్షిక పరీక్షలు

## - చంద్రుగొండ కేజీబీవీ పాఠశాలలో పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసిన అధికారులు

## - పరీక్షల్లో పాల్గొననున్న 505 మంది విద్యార్థులు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



నేటి నుంచి చంద్రుగొండ కేజీబీవీ కళాశాలలో ఇంటర్ మొదటి, ద్వితీయ, సంవత్సర వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. వాటికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం పరీక్షల సిఎస్ వి కవిత, డిఓ బి శ్రీనివాసరావు, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ.... ఇంటర్మీడియట్ మొదటి ద్రుతీయ వార్షిక పరీక్షలు ఈనెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరానికి గాను 278 మంది, ద్రుతీయ సంవత్సరానికి గాను 227 మంది, విద్యార్థులు, మొత్తం 505 మంది విద్యార్థినీ, విద్యార్థులు, పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రానికి జూలూరుపాడు కేజీబీవీ విద్యార్థులు, చంద్రుగొండ కేజీబీవీ విద్యార్థులు, అన్నపురెడ్డిపల్లి కేజీబీవీ విద్యార్థులు,



ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, విద్యార్థులు, హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులను ఉదయం 8:30 నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులందరూ అర్ధగంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోని పరీక్షలు ప్రశాంతయుత వాతావరణంలో రాయాలని సూచించారు.

# మొక్కజొన్న రైతుకు ఎకరాకు 40 వేలు నష్టపరిహారం అందించాలి

## - మాజీ జెడ్పిస్టి బానోతు కొండ

## - అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటల పరిశీలన



**బోనకల్ ప్రభాతవార్త :** బోనకల్ మండలం లో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండల వ్యాప్తంగా రైతులు సాగు చేస్తున్న వేల ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరిగింది. మంగళవారం అఖిలపక్ష పార్టీ ల ఆధ్వర్యంలో బోనకల్ గ్రామానికి చెందిన గుగులోతు వెంకా దెబ్బతిన్న మొక్కజొన్న పంట పొలాన్ని పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి బానోతు కొండా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం రైతుల పాలిట శాపంగా మారిందని, ఒక ఎకరానికి సుమారు 50 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు కంట కన్నీరు మిగిలిందని, అన్నారు. జరిగిన పంట నష్టం పై ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి, ప్రతి ఎకరాకు 40,000 నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, గడ్డి కొప్పుల పుల్లయ్య, బిజెపి నాయకులు గంగుల నాగయ్య, గుగులోతు నాగేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు మరీదు శేషు, తెలుగుదేశం నాయకులు గంగుల శ్రీను, బాధిత రైతులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి వనమా ఆశీస్సులు తీసుకున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన కార్పొరేటర్లు మంగళవారం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్షి ్మ, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు సాగర్ మల్హోత్రా, గుణ చరిత్, మల్లెల స్వప్న, బత్తుల మధుచంద్, సింధు తపస్వి, గుగులోత్ రాంబాబు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల రవిచంద్ర, భట్టు మంజుల, శంకర్, వీరన్న తదితరలు పాల్గొన్నారు.

# ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపునకు ఆహ్వానం

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీ వెంకటరమణ ఆయుర్వేదిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీన కొత్తగూడెం గాజుల రాజం బస్తి పాత బస్ డిపోలో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ రమేష్ బాబు చెప్పారు. ఈ మెడికల్ క్యాంపునకు హాజరుకావాలని డీఎస్పీ ఆదినారాయణ, సిఐ లు కరుణాకర్, ఇంద్రసేనారెడ్డి, వెంకటేశ్వర్లు కు మంగళవారం డాక్టర్ రమేష్ బాబు ఆహ్వానం పలికారు.





కార్పొరేషన్ తోపాటు పరిసర మండలాల ప్రజలు ఈ ఆయుర్వేద ఉచిత మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం 95159 05766, 94408 73399 నెంబర్ కి సంప్రదించాలని కోరారు.

## 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కొత్తగూడెం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**





తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీపిఓఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డైనమిక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా, వైభవంగా మరియు విజయవంతంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఎమ్హెచ్ఓ తుకారాం రాథోడ్, డాక్టర్ తేజశ్రీ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరగడం జిల్లా కమిటీకి విశేష గౌరవాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జిల్లా చీఫ్ అడ్వైజర్ ఎల్. రాంచందర్ మార్గదర్శకత్వంలో, జిల్లా అధ్యక్షులు ఎ. వేణుమాధవ్, జిల్లా కార్యదర్శి సౌమ్య శారోన్ , కోశాధికారి శ్రీమతి బి. లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మురళి మోహన్ , ఉపాధ్యక్షులు శశికళ , పబ్లిసిటీ సెక్రటరీలు ఎ. అజయ్ కుమార్, ఎ. శ్రీలక్ష్మి, జాయింట్ సెక్రటరీ జి. పద్మ, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే సులభంగా లక్ష్యాలను సాధించవచ్చు

- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి
- విద్యార్థులకు అరైవ్‌ఎలైవ్ అవగాహనా కార్యక్రమం..
- పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమే అరైవ్‌ఎలైవ్ 2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అరైవ్‌ఎలైవ్ కాంపెయిన్ 2026 రెండవ విడుతలో భాగంగా మంగళవారం నాడు కొత్తగూడెం క్లబ్ నందు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్దినీ, విద్యార్థులు పాల్గొన్నారు. సుమారుగా 3000 మంది విద్యార్థిని, విద్యార్థులు వివిధ కళాశాలలు, పాఠశాలల నుండి హాజరయ్యారు. ముందుగా మిమిక్రీ కళాకారుడైన రమేష్ విద్యార్థులను తనదైన శైలిలో ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు. అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు. చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు. ఓటీపి, హనీ ట్రాప్, ఆన్లైన్ ట్రేడింగ్, సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.



### - గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే..

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ, సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి



సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్టౌన్ సిఐ కరుణాకర్, 3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు రమణారెడ్డి, ప్రవీణ్, రమాదేవి, విజయ, రాకేష్, విజయ సింహారెడ్డి, ఉమ, సిబ్బంది పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఎన్.కె నగర్ సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్‌కు పితృ వియోగం

**చుంచుపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఎన్ .కె. నగర్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్ తండ్రి బాదావత్ చందా నాయక్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. చందా నాయక్ పార్థివ దేహానికి బిఆర్స్ నాయకులూ పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొని వారి కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి సీతారాములు , శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఏరియాలో పర్యటించిన డైరెక్టర్

**రుద్రంపూర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ డైరెక్టర్



(ప్రాజెక్ట్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు మంగళవారం కొత్తగూడెం ఏరియాలో పర్యటించారు. వెంకటేష్ ఖని కోల్ మైన్స్ లో జరుతున్న మట్టి తొలగింపు పనులను సమీక్షించారు. అనంతరం వికే సిఎం లోని బొగ్గు ఉత్పత్తి కి సంబందించిన సర్వే మ్యాప్ లను సంబంధిత అధికారులతో పరిశీలించి మట్టి తొలగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సింగరేణి అధికారులకు, కాంట్రాక్టర్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రోజువారీ బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ నరసింహారావు ని అడిగి తెలుసుకున్నారు. నూతనంగా అనుమతులు వచ్చిన వికేఓసిబొగ్గు ఉత్పత్తి ప్రారంభ పనులను ఆలస్యం చేయకూడదని, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో పూర్తి చేయాలని అలాగే అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థం పెంచేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తో పాటు జిఎం ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ దేవేందర్, కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు



జిఎం జి వి కోటి రెడ్డి, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవి నరసింహారావు, మేనేజర్ శ్రీరామచంద్ర మురళీ సెక్యూరిటీ అధికారి యూ. అభిలాష్ ఇతర సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్.. టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- సీఎస్ రామకృష్ణ రావు**
**- నేటి నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ**
**- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**
**- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**
**- ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**



**ఖమ్మం ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**
ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ.. పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షున్నంగా తనిఖీలు చేసి, ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ రవాణా నివారించడంలో అంగన్వాడీ చాలా కీలకం

**- జిల్లా సంక్షేమ అధికారి విజేత**
**- సీడీపీఓ వీర భద్రమ్మ**
**- ప్రజ్వల సమన్వయ కర్త సురేష్ కుమార్**

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
అక్రమ రవాణా నివారించడం లో అంగన్వాడీ టీచర్ల పాత్ర చాలా కీలకం అని జిల్లా సంక్షేమ అధికారి విజేత,అర్బన్ ప్రాజెక్ట్ సీడీపీఓ వీర భద్రమ్మ,ప్రజ్వల సమన్వయ కర్త సురేష్ కుమార్ అన్నారు.మంగళవారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, మహిళా శిషు సంక్షేమ శాఖ ఖమ్మం సమన్వయం తో అంగన్వాడీ టీచర్స్ కీ మనుషుల అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్ పైన రెండు రోజుల శిక్షణ కార్యాక్రమం ను జిల్లా సంక్షేమ అధికారి విజేత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ.... మానవ అక్రమ రవాణా అనేది ఒక అంతర్జాతీయ సమస్య, ముక్యంగా మహిళలు, అమ్మాయిలు దీని బారిన పడుతున్నారు, ప్రేమ పెళ్లి ఉద్యోగం సినిమా అవకాశాలు డబ్బు ఆశ చూపి అమ్మాయిలను మోసం చేసి వేరే ప్రదేశాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహల్లో అమ్మివేస్తున్నారు. అక్కడ వారు అత్యంత దారుణంగా హింస కు గురి అవుతున్నారు. ఒక మహిళా ఇలాంటి వాటిని తట్టుకునే శక్తి ఉంటుందా, ఇలాంటి వాటిని చూసి ఉపేక్షి ంచకుండా వెంటనే రిపోర్ట్ చేయాలి, ప్రతి అంగన్వాడీ టీచర్ అక్రమ రవాణా పై అవగాహనా పెంచుకుని నివారించడానికి ప్రయత్నం చేయాలి అని అన్నారు సీడీపీఓ వీర భద్రమ్మ మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్ పాత్ర సమాజ అభ్యున్నతికి ఎంతో అవసరం అని, మన పరిధిలోని మహిళలు, అమ్మాయిలు జాగ్రత్త గా ఉండేలాగా అవగహన కల్పించాలి, ముక్యంగా సైబర్ ట్రాఫికింగ్ ద్వారా సోషల్ మీడియా గేమ్స్ లాంటి వాటి ద్వారా మోసం చేయబడుతున్నారు. ఏదైనా జరిగినప్పుడు భయపడకుండా ఎలా, ఎవరికి సమాచారం ఇవ్వాలి అనేది తెలుసుకుని అప్రమతంగా ఉండాలని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి అవగాహనా కల్పించాలి అని అన్నారు ప్రజ్వల సంస్థ సమన్వయ కర్త సురేష్ కుమార్ మాట్లాడుతూ... సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహనా, శిక్షణ కార్యక్రమం లను నిర్వహిస్తున్నము. ఈ శిక్షణలో అక్రమ రవాణా మరియు సైబర్ ట్రాఫికింగ్ ఎలా జరుగుతుంది, అమ్మాయిలను ఎలాంటి హింసకు గురి చేస్తున్నారు అనే అంశాలు, అదేవిదంగా చట్టాలు భారతీయ న్యాయ సంహిత ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రీవెన్షన్ యాక్ట్, పోక్సో యాక్ట్, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, జూవెనల్ జస్టిస్ యాక్ట్లాంటి చట్టాలు, 1098 (చైల్డ్ లైన్) 100 (పోలీస్) 181 (మహిళా హెల్ప్ లైన్) 1930 (సైబర్ ట్రాఫికింగ్) ల గురించి వివరిస్తూ అంగన్వాడీ టీచర్స్ గా సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణా నిరోదానికి సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సూపర్ వైజర్ లు,ప్రజ్వల సిబ్బంది అనిల్ కుమార్, మితాళి రాజ్ ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ లోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.




# ట్రస్మా గౌరవ సలహాదారునిగా గీతాంజలి అప్పారావు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**



ఖమ్మం పట్టణం లోని శ్రీనివాస నగర్ లోనీ గీతాంజలి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ టి .వి అప్పారావు ఖమ్మం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం (ట్రస్మా ) గౌరవ సలహాదారుగా ఎన్నికయ్యారు. న్యూ విక్టరీ పాఠశాలలో జరిగిన సమావేశంలో టీవీ అప్పారావు ను గౌరవ సలహాదారుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం డివిజన్లో దాదాపు 100కు పైగా ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నాయి. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఖమ్మం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం అభివృద్ధికి తాను పూర్తిస్థాయిలో నిరంతర సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడు గుర్రం కాంతారావు ట్రస్మా రాష్ట్ర నాయకులు ఐ.వి. రమణా రావు, ఎం.డి అజారుద్దీన్, శశిధర్ రెడ్డి, ఖమ్మం డివిజన్ ట్రస్మా అధ్యక్షులు ఎం.డి జాఫర్ మతిన్ సెక్రటరీ సూరిబాబు, ట్రెజరర్ మోహన్ రెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. గౌరవ సలహాదారునిగా ఎన్నికైన టీవీ అప్పారావును పుర ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీల నేతలు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు ఈ సందర్భంగా అభినందించారు.

# పసికందు మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**– బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ**

**ఖమ్మం ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర శివాలయం లో కొంతమంది వ్యక్తుల ఘాతుకానికి బలై 2నెలల చిన్నారి మరణానికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షి ంచి,భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల (ఆర్జేసి) కృష్ణ డిమాండ్ చేశారు.మంగళ వారం ఖమ్మం లో జరిగిన బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ దళిత,బీసీ కుటుంబాలకు చెందిన భార్యా,భర్తల పై కిరాతకంగా దాడి చేసి,చిన్నారి మరణానికి కారణమైన వారిపై ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని,బీసీ ల రక్షణకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు.బాదితుల పక్షాన నిలబడి వారికి అండగా నిలవాల్సిన పోలీసులు వారిపైనే కేసులు పెట్టడం శోచనీయం అన్నారు.చిన్నారి మృతికి కారణం అయిన వారిని శిక్షి ంచే వరకు బీసీ సంఘాలు బాధిత కుటుంబానికి అండగా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల నాయకులు కూరాకుల నాగభూషణం,బొమ్మా రాజేశ్వర రావు, కత్తి నెహ్రూ, దొడ్డా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గోల్డ్ మెడలిస్ట్ నవీన్ యాదవ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**



నియోజకవర్గం బయ్యారం మండలంలోని ఉప్పలపాడు శివారు గొల్లగుడెం గ్రామానికి చెందిన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బయ్యా నవీన్ యాదవ్ కు శ్రీ హరివాసం రియల్ ఎస్టేట్ చైర్మన్ పెండెల హరికృష్ణ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా అందచేశారు. ఇటీవల ఇండోనేషియాలో జరిగిన అంతర్జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీల్లో ఇండియా జట్టు నుండి నవీన్ ఆడి గోల్డ్ మెడల్ సాధించిన నవీన్ ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నాయకులు మధుకర్ రెడ్డి, గందే సదానందం, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామ పంచాయతీలలో ఎంపిడిఓ పర్యటన

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 24:**

అశ్వాపురం మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామ పంచాయతీ లైన గొందిగూడెం, గొందిగూడెం కొత్తూరు, ఎలకలగూడెం గ్రామ పంచాయతీ లలో ఎంపీడీఓ ముత్యాలరావు మంగళవారం పర్యటించారు.గ్రామ పంచాయతీ పరిధిలోని నర్స రీలను,ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.స్కూల్ ల లోని మిడ్ డే మీల్స్ ను పరిశీలించారు.గ్రామ పంచాయతీ లలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించి కూలీలకు వేసవి కాలం రాబోతున్న దృష్ట్యా తగు సూచనలు,ముందు జాగ్రత్తలు తెలియచేశారు.అనంతరం రేపటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించబోతున్న అశ్వాపురం జూనియర్ కళాశాల సెంటర్ లోని




వసతులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు తాటి వెంకట లక్ష్మి ్మ,కల్లేటి నాగమణి,పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది,జూనియర్ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ పట్టాలు రద్దు చేయాలి

**- మా భూములు మాకు ఇప్పించండి**

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందచేసిన గిరిజనలు**

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 24:**





అశ్వాపురం మండలంలోని ఆనందాపురం గ్రామం లోని 30 గిరిజన కుటుంబాలు స్థానిక రెవిన్యూ కార్యాలయంలో భూమి తమదంటూ న్యాయం చేయాలంటూ సోమవారం కల్యాణలక్ష్మి ్మ చెక్కులు పంపిణీ కి విచ్చేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు,అశ్వాపురం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.వారు పత్రికా విలేఖరులకు తెలిపిన వివరాల ప్రకారం వారు గతంలో ఈ 30 కుటుంబాలు ప్రస్తుత ఆనందపురం గ్రామానికి సమీపాన టేకులగూడెం గ్రామం పేరుతో 4 ఎకరాల భూ విస్తీర్ణంలో ఒక సమూహం లా జీవిస్తూ తమ జీవనాన్ని కొనసాగిస్తుండగా 1974 సంవత్సరంలో రోడ్డు మార్గం లేక రవాణా మార్గం లేని కారణంగా ప్రభుత్వం ఆదేశానుసారంగా అక్కడి నివాస గృహాలను వదిలి ఆనందాపురం గ్రామంలో కలసి జీవిస్తున్న తరుణంలో ఆ గిరిజన కుటుంబాలకు సంబంధించిన భూములను ఎలాంటి ఆధారాలు లేకుండా కొంతమంది పట్టాలు చేపించుకున్నారని,ప్రభుత్వం వారికి పట్టా దారులుగా చేసి వారికి పట్టాలు మంజూరు చెయ్యడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.అట్టి భూమికి సంబంధించి వివరాలు పూర్వం నుండి పరిశీలన చేసి నిజ నిజాల పట్ల విచారణ జరిపి,అక్రమ పట్టాలు రద్దు చేయాలని,మాకు సంభందించిన అట్టి 4 ఎకరాల భూమిని మాకు చెందేలా చర్యలు అధికారికంగా తీసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆనందపురం సర్పంచ్ ముర్రం సమ్మయ్య, కంగాల వీరాస్వామి, సోడే గోపాల్, ముర్రం శేఖర్, ముర్రం సత్యనారాయణ, సోడే సీత్తయ్య, సోడే సత్యనారాయణ, తంగేళ్ల సత్యం, ముర్రం కిట్టయ్య, ముర్రం శేఖర్, ముర్రం రామకృష్ణ, పొడియం వెంకటేశ్వర్లు, తంగేళ్ల సందీప్, కాక కామయ్య, ముర్రం భద్రమ్మ, ముర్రం సుశీల, కారం కుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రతి శాఖ అధికారులు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

**- ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే**

**ప్రభుత్వ లక్ష్యం: పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:**





పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, ప్రతి శాఖ అధికారులు పనుల పూర్తి తేదీలను స్పష్టంగా తెలపాలని నిర్ణయించిన గడువులోపు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో మంగళవారం పినపాక నియోజకవర్గంలోని అన్ని విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో సమగ్ర రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరం పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాలలో పంచాయితీ రాజ్,ఇరిగేషన్, రోడ్ అండ్ బిల్డింగ్స్, ఐటీడీఏ, ట్రైబల్ వెల్ఫేర్,పబ్లిక్ హెల్త్, తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ సొసైటీ వంటి ప్రతి శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రస్తుతం పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎప్పటికల్లా పూర్తి చేయగలరు, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులు , కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి శాఖ అధికారులు పనుల పూర్తి తేదీలను స్పష్టంగా తెలపాలని, నిర్ణయించిన గడువులోపు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అన్ని ఇంజనీరింగ్ విభాగాల ఈఈలు,డిఈ లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత సర్వే మజ్దూర్ పరీక్ష

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నందు వివిధ గనులు, విభాగాలలో పని చేస్తున్న జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులకు ఏరియాలో ఖాళీగా ఉన్న సర్వే మజ్దూర్ ఉద్యోగాల భర్తీ కొరకు మంగళవారం పైలట్ కాలనీ ఎంవీటీసీ కార్యలయం నందు ఏరియా ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి పర్యవేక్షణలో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 8 పోస్టులకు గాను 85 మంది దరఖాస్తు చేసుకోగా 72 అభ్యర్థులు వ్రాతపరీక్షకు హాజరయ్యారు. ఏరియా అధికారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా జరిగిన పరీక్ష ఫలితాలను సాయంత్రం 5:00 గంటలకు జనరల్ మేనేజర్ మణుగూరు ఏరియా కార్యలయం నందు నోటీస్ బోర్డ్ ద్వారా తెలియజేసినట్లు ఎంపికైన అభ్యర్థులను ఖాళీలకు అనుగుణంగా సర్వే మజూర్ పోస్టులలో నియామకం చేయబడుతుందని ఏరియా అధికార



ప్రతినిధి అండ్ డిజిఎం (పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(ఐఈ) సిహెచ్ రాంబాబు, ఎంవిటిసి మేనేజర్ నాగేశ్వర రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, సీనియర్ పీవో సింగు శ్రీనివాస్, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజ్ నర్సు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం. నరసింహరావు, జూనియర్ అసిస్టెంట్ రేవంత్, శ్రియ వైష్ణవి, డి.శిల్ప, సీనియర్ సెక్యూరిటీ గార్డ్ రాజేశ్ పాల్గొన్నారు.

## అధిక ఫీజులను వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి

**- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదు**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు పవన్ సాయి**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల పై తగు చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ.ఐ.ఎస్.ఎఫ్)రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.ఈ మేరకు అశ్వాపురం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ఉన్న అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు పరీక్షల పేరిట అధిక వసూలకు పాల్పడుతున్నారని, అలాగే విద్యాసంస్థల్లో ఏదైనా ఫీజ్ పెండింగ్ లో ఉంటే పరీక్షలు రాయనివ్వమని,హాల్ టికెట్స్ ఇవ్వమని బెదిరిస్తున్నారని అన్నారు.అలా బెదిరించడం వలన విద్యార్థులు మనస్థాపానికి గురై అఘాయిత్యానికి పాల్పడితే ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను ప్రశ్నించారు.అలా బెదిరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని,ఏ ఒక్క విద్యార్థికి నష్టం జరిగినా దానికి అధికారులదే బాధ్యత అని, ఎ ఐ ఎస్ యఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమాలు నిర్మించి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## మణుగూరులో సైడ్ డ్రైన్ నిర్మాణంకు ఎమ్మెల్యే పాయం భూమి పూజ

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గోల్డ్ షాప్ లైన్ నుండి పల్లె దవాఖాన వరకు సుమారు రూ.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబడనున్న సైడ్ డ్రైన్ పనులకు భూమి నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా, కాలుష్యం తగ్గిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఈ డ్రైన్ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. ప్రసాదరావు, డీఈ శ్రీనివాసరావు, ఏఈ కే. సత్య, వర్క్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, అనిల్ కుమార్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా , మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలమూరి రాజు , ఎస్. గణేష్ రెడ్డి , పాతూరి వెంకన్న , ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: టిపిటిఎఫ్

- అన్ని గిరిజన సంక్షేమ హాస్టళ్లను ఆశ్రమ పాఠశాలలుగా మార్చాలి
- పండిట్స్, పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి
- సిఆర్టిలను, డైలీ వేజెస్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి
- ఈనెల 26న ఐటీడీఏ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన




**ఇల్లందు అర్బన్,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ విద్యారంగ, ఉపాధ్యాయుల,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత సంవత్సరం అక్టోబర్ నెల చివరి వారంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కి ప్రత్యక్ష చర్య నోటీసు ఇచ్చినప్పటికీ,ఈ నెల 15న భద్రాచలంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చినప్పటికీ,గత సంవత్సరం నవంబర్ నెలలో 12 మరియు 13 తారీకులలో రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశ పోరాటంలో భాగంగా అన్ని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహించినప్పటికీ సమస్యలు పరిష్కరించబడకపోవడం లేదా చర్చలు చేయబడకపోవడంతో అనివార్యముగా రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లకు మరియు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులకు మెమోరాండం సమర్పించడం జరుగుతుందని, వచ్చేనెల 10న గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన జరపనున్నట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్,జిల్లా కార్యదర్శి గుగులోత్ భాగ్యరావులు ఉపాధ్యాయులకు తెలిపారు. ఇల్లందు టి పి టి ఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షులు భూ వెంకట్రామ్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ! గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో భాషా పండితుల, పిఈటిల పోస్టులను వెంటనే అప్గ్రేడ్ చేసి వారికే పదోన్నతులు ఇవ్వాలని, సిఆర్టిలకు,డైలీ వేజ్ వర్కర్లకు మినిమం టైమ్ స్కేల్ ఇచ్చి వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని,వారికి ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.జీవో 317 అలాకేషన్లలో స్థానికత కోల్పోయిన వారికి షరతులతో కూడిన డిప్యూటేషన్లకు కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలోని ఖాళీలను పరిగణించాలని,అన్ని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని,సర్వీస్ పర్సన్లను నియమించాలని,ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు అన్ని రకాల గ్రాంట్లు విడుదల చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి ఉపాధ్యాయులకు గ్రేడ్ వన్ హెచ్డబ్ల్యుఓ, ఎటిడిఓ, డిటిడిఓ, డిడిలుగా ప్రమోషన్లలో అవకాశాలు కల్పించాలని,అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు హెచ్డబ్ల్యుఓ పోస్టులు మంజూరు చేయాలని,అన్ని వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయాలని,అన్ని జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన పర్యవేక్షణ మరియు అకడమిక్ విధానం అమలు చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో ప్రత్యేక టిఆర్టిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 26న ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం ఎదుట,మార్చి 10న కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం హైదరాబాద్ ఎదుట టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కలదని,ఈ నిరసన ప్రదర్శనలలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, సిఆర్టిలు,డైలీ వేజెస్ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాయం సర్వేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు కాయం లక్షీ  ్మనారాయణ, బానోత్ రాజారత్నం, మండల కార్యదర్శి భూక్య రాములు పాల్గొన్నారు.

## సిద్ధారం పోడు భూముల సమస్యలు పరిష్కరించండి

- ఐటీడీఏ పీవో రాహుల్‌కు వినతిపత్రం అందజేసిన గుమ్మడి నరసయ్య

**టేకులపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**



టేకులపల్లి మండలం సిద్ధారం గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా పోడుభూమి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న గిరిజనుల భూములను ప్రభుత్వం కొంతమందికి మాత్రమే పట్టాలు ఇచ్చి ఇంకా కొంతమందికి పట్టాలి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా వారు ఎంతో కాలం నుండి పంటలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్న గిరిజనులను ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా వారి పత్తి పంటను పీకేయడం తోపాటు ఇబ్బందులకు గురి చేస్తున్నారని లక్షలాది రూపాయల ఖర్చుపెట్టి పండిస్తే పారిశ్రాధికారులు దౌర్జన్యంగా కారణంగా గిరిజన రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది చేస్తున్నారని కావున ఐటీడీఏ పీవో జోక్యం చేసుకొని ఈ సమస్యకు త్వరత గతిన పరిష్కారం చూపించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గుమ్మడి నరసయ్య కోరారు ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## నా భర్తను అక్రమంగా అరెస్టు చేశారు...

- అధికార పార్టీకి పోలీసులు తొత్తుగా వ్యవహరిస్తున్నారు
- చంద్రు తండా సర్పంచ్ సంతోష తీవ్రంగా ఆరోపించారు

**టేకులపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**




టేకులపల్లి మండలం చంద్రుతండా గ్రామపంచాయతీలో మేము ఇండిపెండెంట్ సర్పంచ్ గెలిచినప్పటి నుంచి అడగడుగునా అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే మమ్మల్ని అడ్డుకుంటున్నారు నా భర్త కిషన్ అధికార పార్టీ నాయకులు పోలీసులు కలిసి అక్రమంగా అరెస్టు చేశారని చంద్రు తండా సర్పంచ్ సంతోష తీవ్రంగా ఆరోపించారు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి నా భర్త బానోత్ కిషన్ పనిచేస్తుంటే గ్రామపంచాయతీ కొందరు ఇది జీర్ణించుకోలేని కొట్టు కిషన్ మాన్ కిషన్ రాజా నాయక్ తదితరులు అధికారి పార్టీ అండదండలతో నా భర్త అయిన కిషన్ అన్యాయంగా అరెస్టు చేశారని చంద్రు తండా సర్పంచ్ ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు ఈ విషయంపై తమ పక్షాన ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## అజీం ఖాన్ పార్థివ దేహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళి

**ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**



ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన అజీం ఖాన్ మృతి పట్ల ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈరోజు అజీం ఖాన్ హఠాత్తుగా గుండెపోటుతో కన్నుమూశారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కనకయ్య, బాధితుడి స్వగృహానికి చేరుకుని అజీం ఖాన్ పార్థివ దేహానికి పూలమాల వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో స్థానిక ఎండీ ఖుష్బూ మునావరస్థానిక కౌన్సిల ర్ డి వి వెంకటేశ్వర్లు,మెరుగు కార్తీక్ వార్డు కౌన్సిలర్ ,బోళ్ళ సూర్యం, అజాం, దండుగుల శివ తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

**ఇల్లందు అర్బన్,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**



మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం రొంపేడు గ్రామపంచాయతీ నందు టిఆర్ఎస్ పార్టీ గ్రామపంచాయతీ కమిటీ సమావేశం కావడం జరిగింది . ఈ యొక్క సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర బావ సింగ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిట్టేట ముంచిందని రైతులను దగాసేసి మోసం చేసిందని దుయపడ్డారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతు భరోసా సంక్రాంతి పండగకు ఏస్తానని తర్వాత మున్సిపల్ ఎన్నికలు అయిపోయిన తర్వాత వేస్తానని ఇప్పుడు ఫిబ్రవరి 29 30 తారీకులలో రైతుబంధు చేస్తానని అనడం విడ్డూరంగా ఉన్నది ఎందుకంటే ఫిబ్రవరి నెలలో 29 30 31 తారీకు ఉండనే ఉండవు మతిభ్రమించి నోటికి వచ్చినట్లు మాట్లాడడం చూస్తే రైతులను మోసం చేయాలని ఉద్దేశం తప్ప మరొకటి లేదు కల్లబొల్లి కబుర్లు చెబుతూ రైతులను దగా చేస్తున్నారు యూరియా కట్టలు విషయాలకు వస్తే యూరియా కట్టలు దొరకగా ఆదివాసి గిరిజన రైతులు నానా తంతాలు పన్నారు అదేవిధంగా యూరియా కట్టల విషయంలో వ్యాప్ తీసుకొచ్చి రైతులను నాన్న గోసలకు గురి చేస్తున్నారు దీన్ని బట్టి చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ రైతుల వ్యతిరేకని స్పష్టంగా అర్థమవుతుంది యొక్క కార్యక్రమంలో అజ్మీర రాంబాబు బాదావత్ హరిలాల్ వార్డు మెంబర్లు భానోత్ జోగ్య అజ్మీర పద్మ గూగుల్ సోమన్న మూడు బీమా భూక్యా రాంజీ ధర్మసూత్ లక్షి  ్మ మూడు బదిలీ అజ్మీర భీముడు రమేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

## కెఓసి పిఓపై చర్యలు తీసుకోవాలి..

**టేకులపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కోయగూడెం ఓసి నిర్వాసితులు, నిర్వాసిత గ్రామాల పట్ల కేఓసిపిఓ అనుసరిస్తున్న వైఖరిపై తగదని అతనిపై చర్యలు తీసుకోవాలని పిట్ వన్ ప్రభావిత కిష్టారం నిర్వాసితులు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కిష్టారం గ్రామస్తులు కోయగూడెంలో కలిసి సమస్యలను ఆయన దృష్టి తీసుకెళ్లారు. ఎన్నో ఏళ్లుగా టార్పాలిన్ కట్టి జీవనం కొనసాగిస్తున్నామని కానీ గత కొంత కాలంగా ఓబి క్యాంప్ వద్ద టార్పలిన్ కట్ట వద్దంటూ వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఎమ్మెల్యేకి మొరపెట్టుకున్నారు. కేవసీలో బొగ్గు నిల్వలు మండి విషవాయువులు వెలబడుతున్నాయని ఫలితంగా ప్రభావిత గ్రామాల ప్రజలు అనారోగ్యాల గురవుతున్నారని వారు ఎమ్మెల్యే దృష్టి తీసుకువెళ్లారు. అంతేకాకుండా నిర్వాసిత గ్రామాల పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలని పలుమార్లు కోరినప్పటికీ నిరక్ష  ్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితుల మొరను ఆలకించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటున్న తీసుకుంటారని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం సర్పంచ్ కోరం సుభాష్ చంద్ర బోసు, కిష్టారం సర్పంచ్ కోర్స రామకృష్ణ, పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్, కూరగాయ పంటల సాగు ద్వారా ఆర్థికాభివృద్ధి

**కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ఆయిల్ పామ్, కూరగాయ పంటల సాగు ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చునని అశ్వరావుపేట ఉద్యాన పరి శోధన స్థానం శాస్త్రవేత్త మజ్జిగ శ్రీనివాస్, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి మధుసూదన్, వైరా ఉద్యాన అధి కారి ఆకుల వేణు అన్నారు.కామేపల్లి మం డలం బాసిత్ నగర్ గ్రామంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై మంగళవారం నిర్వహించి న అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొ ని రైతులకు ఆయిల్ ఫామ్, కూరగాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత, సాగు పద్ధతులు, అధిక దిగుబడులు సాధించే విధానాలు,ప్రభుత్వ ప్రోత్సా హక పథకాల పై రైతులకు సమగ్ర అవగాహన కల్పించా రు.అనంతరం శాస్త్రవేత్త మజ్జిగ శ్రీనివాస్,



మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలో అ నుసరించాల్సి న శాస్త్రీయ సాగు విధానా లను వివరించారు.ముఖ్యంగా ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ,ఆల్సా గెలల కోత సమయంలో పాటించాల్సి న జాగ్రత్తలపై రైతులకు సాంకేతిక సూచన లు చేశారు.జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ మాట్లాడు తూ ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నదని, రాబోయే 30-40 సంవత్సరాలపాటు ఈ పంటకు స్థిరమైన అవకాశాలు ఉన్నాయని తెలి పారు.రైతులు ఆయిల్ పామ్ సాగుతో పాటు కూరగాయలలో అంతర పంటలు చేపట్టి ఆదాయాన్ని పెంచుకోవాలని సూ చించారు.వైరా ఉద్యాన అధికారి ఆకుల వేణు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తు న్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని,ఆయిల్ పామ్ కూరగాయ పంటల సాగు ద్వారా ఆర్థికాభివృద్ధి సా ధించాలని రైతులకు సూచించారు.ఈ కా ర్యక్రమం ద్వారా రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి పెరిగినట్లు అధికారులు తె లిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ సాజి, మండల వ్యవసాయ అధి కారి బి.తారా దేవి, ఆయిల్ ఫెడ్ డిప్యూ టీ మేనేజర్ శంకర్, ఏ.ఇ.ఓ.లు, హెచ్ ఈ ఓ లు, గ్రోమోర్ ప్రతినిధులు,వివిధ గ్రామా ల రైతులు పాల్గొన్నారు.

## బర్లగూడెం లో ఉపాధి పనులను తనిఖీ చేసిన సర్పంచ్



**కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం బర్లగూడెం పంచా యతీ పరిధిలోని గ్రామాల్లో నిర్వహిస్తు న్నఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ మాలోత్ కిషన్, పంచాయతీ కార్యదర్శి అజ్మీర రాంబాబు తనిఖీ చేశారు.ఈ సం దర్భంగా క్షేత్రస్థాయిలో కూలీలు చేస్తున్న పనులు, ప్రగతి, కూలీల హాజరు శాతం ను పర్యవేక్షించారు.ఉపాధి పథకమును పేదలు, కూలీలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.చేసే పనిని బట్టే ప్రభుత్వం వారికి తగిన వేతనం చెల్లిస్తుందని స్పష్టం చేశారు.కష్టపడి పనిచేసి తగిన వేతనం పొందాలని తద్వారా జీవనభృతిని, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవాలని సూ చించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీ లు, ముఠామేస్త్రీలు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీధి లైట్లు లేక.. పాముల నిలయంగా పీహెచ్సీ ప్రాంతం

**కొణిజర్ల ఫిబ్రవరి 24 ప్రభాత వార్త :**



మండల కేంద్రం కొణిజర్ల పీహెచ్సీ ప్రాంతంలో వీధి లైట్లు వెలుగకపోవడంతో అంధకారంగా మారి ఏకంగా పాములకు ఆవాసనిలయంగా మారిన దుస్థితి ఏర్పడిందని అ ప్రాంతం వాసులు మొత్తుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి లైట్లు వెలుగక పోవడంతో అంధకారంగా మారి,అ దారిలో నడిచి వెళ్ళాలంటేనే భయంగా ఉందని, పిల్లలను రాత్రి సమయంలో బయట అడుగు పెట్టనిచ్చే పరిస్థితి లేదని, ఈ వీధిలో గత నాలుగు రోజుల క్రిందట త్రాచు పామును కనపడగా కొట్టి చంపడం జరిగిందని, సోమవారం రాత్రి కూడా కట్ల పింజర పాము కనపడడంతో చంపడం జరిగిందని, ఇళ్ళల్లోకి చేరి కరుస్తాయనే భయం కలుగుతుందని, అధికారులు, సర్పంచ్ స్పందించి తక్షణమే స్పందించి పీహెచ్సీ ప్రాంతంతో వీధి లైట్లు వేసి వెలిగేలా చూడాలని కోరుతున్నారు. ఇట్టి విషయమై స్థానిక సర్పంచ్ గూడే పుష్పావతి ని వివరణ కోరగా పాముల విషయం ఆ ప్రాంత మహిళలు నా దృష్టికి తీసుకొచ్చారని, వెంటనే సిబ్బందికి చెప్పి వీధి లైట్లు వేయిస్తానని తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళకు ఘన సన్మానం



**వైరా టౌన్ ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**

వైరాలో కొమిరిశెట్టి శ్రీధర్ చిట్ఫండ్ కంపెనీ నందు నూతనంగా మొట్ట మొదటిసారిగా మహిళా మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కాపా చంద్రకళను, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ను, 2 వార్డ్ కౌన్సిలర్ తిరుపతి శివకుమారి,12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, 13 వ వార్డు కౌన్సిలర్ ముల్లపాటి విజయలక్ష్మిని వారి ఇంటి వద్ద అత్యంత ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ కాప చంద్రకళ మాట్లాడుతూ ఆరో వార్డు ప్రజలు నన్ను గెలిపించి నందు కు ముందు గా కృతజ్ఞతలు తెలియాచేశారు. వైరా మున్సిపాలిటీ అందరి కౌన్సిలర్ల సహకారంతో నెంబర్ వన్ గా ఉంచుతానని పారదర్శకతతో పనిచేస్తానని అవినీతి రహిత పాలన అందించటమే నా ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు. వార్డులలో ముఖ్యమైన సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్ మెంబర్లు ఆరుగురు మహిళలు కౌన్సిలర్ గా ఎన్నిక కావడం సంతోషమని జిల్లాలోని లయన్ మెంబర్లు నలుగురు మున్సిపల్ చైర్పర్సన్లుగా ఎన్నికయ్యారని ఈ సందర్భంగా తెలిపారు. సేవే మార్గంగా పనిచేస్తూ సమాజంలో ఉన్న ప్రజలకు సేవలందించడం ద్వారానే ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబడ్డారని ఆయన అన్నారు. వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ముళ్ల పాటి సీతా రాములు మాట్లాడుతూ మున్సిపాలిటీని జిల్లాలోని మోడల్ మున్సిపాలిటీగా మునిసిపల్ చైర్మన్ చంద్రకళ సహకారంతో ముందు ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, లగడపాటి ప్రభాకర్ రావు,నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, చింతోజు నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్ రావ్, గద్దె నీరజ, చెరుకూరి శ్రీనివాసరావు, నంబూరి రామారావు, నంబూరి శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు,కొల్లా రాంబాబు, కట్ల సురేష్, మిట్టపల్లి శ్రీనివాసరావు, సుగ్గల మాధవి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులూ ఇంటర్ పరీక్షలు బాగా రాయండి

**ఏన్కూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

:నేడు ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని..విద్యార్థులకు.. శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ శుభాకాంక్షలు తె లిపారు.ఈ పరీక్షలు మీ జీవితంలో ఒక ముఖ్యమైన దశ..ఈ పరీక్షలను ప్రతి ఒక్కరూ ధైర్యంగా..ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని..మీరు కష్టపడి చదివిన చదు వు కు ప్రతిఫలం తప్పకుండా మీకు దక్కుతుం దన్నారు.




## భూ పంచాయతీ పరిష్కారం కాలేదని సెల్ టవర్ ఎక్కి ఓ యువ రైతు హల్చల్.

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



పైనంపల్లిలో భూపంచాయతీ ని పరిష్కారం చేయటం లేదని ఓ యువ రైతు సెల్ టవర్ ఎక్కి హల్ చల్ చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. చెరువుమాధారం గ్రామానికి చెందిన ఆకుల శ్రీను (38) అనే యువ రైతుకు కుటుంబం నుంచి వచ్చిన భూమి తమ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయటం లేదని దీని వలన ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు తమకు అందటం లేదని ఆవేదన చెంది మంగళవారం సాయంత్రం పైనంపల్లి వద్ద ఉన్న సెల్ టవర్ ఎక్కాడు. విషయం తెలుసుకుని స్థానిక పోలీసులు ఘటనా స్థలంకు చేరుకుని శ్రీను తో మాట్లాడే ప్రయత్నం చేశారు. రాత్రి 8 గంటల వరకు సెల్ టవర్ పై ఉండటంతో ఆందోళనకరంగా మారింది. సెల్ టవర్ పై చిమ్మ చీకట్లో ఉండటంతో ఏం జరుగుతుందోనని అంతా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇటు కుటుంబ సభ్యులు, స్థానికులు, అధికారులు ఫోన్ ద్వారా సంప్రదింపులు జరుపుతున్నప్పటికీ వినకపోవటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తన భూ పంచాయతీని పరిష్కరించే వరకు దిగేది లేదని భీష్మించుకున్నారు. దీంతో అధికారులు సదరు రైతుకు ఎలాంటి ప్రమాదం జరగకూడదని అగ్నిమాపక శాఖ ఫైరింజన్ ను ఘటనా స్థలం లో సిద్ధంగా ఉంచారు. పోలీసులు అప్రమత్తమైన్నారు. ఏం జరుగుతుందోనని ఇటు పైనంపల్లి, ఆటు చెరువుమాధారం గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఘటనా స్థలంకు చేరుకున్నారు. దాదాపు 2 గంటల తరువాత శ్రీను సెల్ టవర్ దిగటంతో స్థానికులు, కుటుంబ సభ్యులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## అకాల వర్షానికి మొక్కజొన్న రైతు విలవిల కల్లాలోనే తడిసిన మిర్చి

**తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న నేల రాలింది. కేశవాపురం, నారాయణపురం గ్రామాల్లో అకాల వర్షానికి మొక్కజొన్న నేల రాలడంతో రైతు దిక్కుతోచని స్థితిలో కన్నీరుమున్నీరవుతున్నాడు. కేశవాపురంలో దాదాపు పది ఎకరాలకు పైగా అకాల వర్షానికి నేల రాలడంతో లబోదిబోమంటున్నారు. సోమవారం పది గంటల వరకు కూడా వాతావరణంలో ఎటువంటి మార్పు లేకపోగా ఒంటి గంట తరువాత వాతావరణంలో మార్పు వచ్చి భారీ వర్షం కురవడంతో పలుగ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన మిర్చి కూడా తడిసింది. దీంతో రైతులు తమను ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేస్తాం

**తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



సత్తుపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేస్తామని జనసేన పార్టీ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి వేమురి శంకర్గౌడ్ సమక్షంలో కలకొడిమకు చెందిన సంగీతం సాయిచంద్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీలోకి తమను ఆహ్వానించినందుకు అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం పనిచేస్తానని హామి ఇచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ట పెంచడం కోసం తన శక్తి మేరా కృషిచేస్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజలింగం, వలపుల నాగబాబు, సింగపూర్ అప్పారావు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం.
## రెండు పరీక్ష కేంద్రాలలో 465 మంది



**ఏన్కూరు,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రా రంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్ర భుత్వ జూనియర్ కళాశాలలో..తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర..కళాశా లలో రెండు పరీక్ష కేంద్రాలలో ఇంటర్ పరీక్షల కొరకు అధికారులు అన్ని ఏర్పా ట్లను సిద్ధం చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సిం హాచలం తెలిపారు.ఉదయం 9:00 గంటల నుండి ప్రథమ సంవత్సర విద్యా ర్థులకు..ద్వితీయ భాష (సెకండ్ లాంగ్వేజ్ )పరీక్షతో ప్రారంభం కానున్నాయి.

విద్యార్థులు ఉదయం తొందరగా పరీక్షల కేంద్రాలకు చేరుకోవాలి.ఉదయం గం: 8:30 నిమిషాలకే విద్యార్థులను పరీక్షల కేంద్రాల్లోకి అధికారులు అను మతిస్తారు.నిమిషం ఆలస్యమైనా అనుమతించే ప్రసక్తే లేదని బోర్డు స్పష్టం చేసినప్పటికీ..ప్రభుత్వం ఈ ఏడాది 5 నిమిషాల గ్రేస్ పీరియడ్‌ను వెసులు బాటు కల్పించింది.ఈ

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్ల ను పరీక్ష సమయంలో మూ సివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.ఈ రెండు పరీక్ష కేంద్రాల వ ద్ద విద్యార్థులకు తాగునీరు..ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు వైద్య సౌకర్యాల ను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు..స్మార్ట్ వాచ్‌లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమ తి లేదని..విద్యార్థులు తమ హాల్ టికెట్లతో పాటు అవసరమైన స్టేషనరీని మాత్రమే తెచ్చుకోవాలని ఏన్కూరు మండల విద్యాశాఖ అధికారులు విద్యా ర్థులకు సూచించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో మొత్తం 254 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతుండగా వీరిలో150 మంది జన రల్ విద్యార్థులు..104 మంది ఒకేషనల్ విద్యార్థులకు పది గదులను అధికా రులు కేటాయించారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర..కళా శాల పరీక్ష కేంద్రంలో 211 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతుండగా వీరి కి పది గదులను కేటాయించినట్లు అధికారులు తెలిపారు.ఈ రెండు పరీక్ష కేం ద్రాలకు 465 మంది విద్యార్థిని..విద్యార్థులు హాజరుకానున్నారు.ఈ పరీక్ష కేం ద్రాలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిడెంట్ గా గూడపాటి కృష్ణ ప్రసాద్..డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా కోట కిరణ్ తోపాటు12 మం ది ఇన్విజిలేటర్లు..అదే విధంగా తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర..జూని యర్ కళాశాలలో పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిడెంట్ వేము రాజు..డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా కే.శ్రీనివాస్ తోపాటు11మంది ఇన్విజిలేటర్లు వ్యవహరించను న్నారు.

## నేడు ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**కారేపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



ఇంటర్ పబ్లిక్ వార్షిక పరీక్షలు బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉన్నాయి. మండల కేంద్రమైన కారేపల్లి లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మోడల్ స్కూల్ యందు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది.ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులు గంట ముందే అంటే.. ఉదయం 8 గంటల వరకు సెంటర్లకు చేరుకోవాల్సి ఉంటుంది. ప్రతి సెంటర్లోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని బోర్డు కంట్రోల్ రూమ్కు అనుసంధానించారు.అయితే ట్రాఫిక్, ఇతర కారణాల వల్ల ఆలస్యమైతే విద్యార్థులు నష్టపోకూడదన్న ఉద్దేశంతో.. పరీక్ష ప్రారంభం అయ్యాక 5 నిమిషాల వరకు అనుమతించనున్నట్టు ఆయన స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణప్రభుత్వ జూనియర్ కాలేజ్ కారేపల్లి సెంటర్ నందు 238 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా మోడల్ స్కూల్ నందు 284 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం 522 మంది విద్యార్థులు 522 ఇంటర్ ద్వితీయ సంవత్సరం 490 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీటి సౌకర్యం వైద్యం ఇతర మోలిక వసతులను కల్పించారు.

## ఉద్యమకారులకు పెన్షన్స్ అందివ్వాలి

**కారేపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

తెలంగాణ సాధనలో పోరాడిన ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సింగరేణి మండల ఉద్యమకారులు భూక్య చందు నాయక్ జుంకీలాల్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో మంగళవారం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పలు ఇబ్బందులను ఎదుర్కొని అనేక కేసులు బనాయించిన



అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారుల పరిస్థితి నేడు ధమనీయంగా మారిందన్నారు. పలు బాధిత కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు . ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉద్యమకారులు దాఖలు చేసిన పిటిషన్ను హైకోర్టు విచారించి తీర్పునిచ్చింది అన్నారు. సంక్షేమ కార్యక్రమాల తో వందలాది కుటుంబాలకు మేలు జరుగుతున్న క్రమంలో. ఉద్యమకారులను కూడా ప్రభుత్వమే ఆదుకోవాల్సి ఉందన్నారు.




## నీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు



**కారేపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నామని రావోజీ తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ అన్నారు. సింగరేణి మండలంరావోజి తండ గ్రామంలో సర్పంచ్ ఎస్ డి ఎఫ్ 5 లక్షల రూపాయల నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో అంతర్ రహదారులు పూర్తిగా సీసీ నిర్మాణాలు ఎమ్మెల్యే సహకారంతో పూర్తయ్యేలా ప్రయత్నిస్తానని అన్నారు. ప్రధానంగా రహదారులపై వరద నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లే విధంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తా ఉన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూస్తానన్నారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సాధించామని పంచాయతీ ట్రాక్టర్ లో చెత్తాచెదారం వెయ్యాలని సూచించారు. పరిసరాల పరి శుభ్రత పైనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమానికి ఏడో వార్డు సభ్యులు బుజ్జి పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్, గ్రామస్తులు జి భగవాన్, బి లాలు వర్క్ చేసే వీడీసీ నెంబర్ వీ రవి పి నాగేశ్వరరావు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను ఆదుకుందాం: డాక్టర్ మురళీకృష్ణ.

**వైరా రూరల్ ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**



వయసు పైబడిన నిరుపేద వృద్ధులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలని వృద్ధాప్యంలో వారికి చేయూతనందించాలని ఫాస్ట్ జిల్లాగవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. వైరా మండలం గొల్లపూడి గ్రామంలో ఉన్న విశ్వాస వృద్ధుల వసతి గృహం నందు లయన్ ఉండ్రు శ్యాంబాబు తండ్రి అయిన ఉండ్రు ఆనందరావు రెండవ వర్ధంతి సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆనందరావు జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమైన వృద్ధుల ను అత్యంత శ్రద్ధగా వారి ఆరోగ్య బాగోగులను ఆశ్రమ నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ద్వారా ప్రతి ఒక్కరు వృద్ధులకు చేయూతను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి జిల్లా విజన్ ఐ కేర్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ గ్రేట్ విజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జాలా మహాలక్ష్మి గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ గంగవరపు కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షం... నేలకొరిగిన రైతుల ఆశలు..

### వేల ఎకరాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న పైర్లు...
### కల్లాల్లో తడిచిన మిర్చి..

**.కొణిజర్ల ఫిబ్రవరి 24 ప్రభాత వార్త :**

పట్టెడన్నం కోసం రైతన్నలు కోటి ఆశలతో ముందడుగు వేసి చెమటోడ్చి మరీ రెక్కలరిగేలా కష్టం చేసి పంటలు పండించి చేతికొచ్చేలోపే.. అకాల యముడిలా“ అకాల వర్షం రూపంలో అర్ధరాత్రి కురిసిన వరుణుడి ప్రతాపనికి కొణిజర్ల మండలంలో వేల ఎకరాల్లో మొక్కజొన్న పైర్లు ఎక్కడికక్కడ చాప చుట్టినట్లు నెలకొరిగడంతో రైతన్నలు అయోమయంలో పడి వేదన పడుతున్న దుస్థితి నేడు నెలకొన్నది. వివరాల్లోకి వెళ్తే అకాల వర్షానికి మండల పరిధిలో పల్లిపాడు, దుద్దిపూడి, చిన్నమునగాల, కొత్త కాచారం, కొండవనమాల, రెడ్డిగూడెం, పెద్దగోపటి, తదితర గ్రామాల్లో సుమారు ఒక్కో గ్రామంలో వందల ఎకరాల్లో, రైతులు వేసిన మొక్కజొన్న పైర్లు దెబ్బతిని నెలకొరిగడంతో పాటు అక్కడక్కడ కల్లాల్లో ఎండబోసిన మిర్చి తడిచిముద్దయింది.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా కురిసిన వర్షాలకు, పూర్తి స్థాయిలో పంటలు దెబ్బతిని నష్టపోతూనే ఉన్నామని, ఈ సారైనా చివరి పాల కంకుల దశకు వచ్చిన మొక్కజొన్న పంట చేతికొచ్చి అప్పుల కష్టం తీరి కాస్త సేదతీరుదామనేలోపే, ఇట్టి పంటలపై అకాల వర్షం రూపంలో



వరుణుడు కురిసి చూపిన ప్రతాపానికి మొక్కజొన్న పైరంతా చాపచుట్టినట్లు నేలాకొరగడంతో అయోమయంతో,దిక్కు తోచని దుర్భర స్థితిలోనికి వెళ్లి,ఆశలపంటలన్నీ నెలకొరిగాయని ఆవేదన చెందుతూ.. గతంలో కూడా అతిగా కురిసిన వర్షాలకు పెసర, ప్రత్తి పంటలు పూర్తి స్థాయిలో నష్టపోయినప్పుడు కూడా సంబందించిన అధికారులు ప్రభుత్వ పరిహారం కోసం పంట నష్ట సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపినా కూడా ఇట్టి నష్ట పరిహారం నేటికీ ఇవ్వకపోవడం దురదృష్టమని తెలుపుతూ ఈ సారైనా ప్రభుత్వం పెద్దమనసు చేసుకొని నష్టపోయిన ప్రతీ మొక్కజొన్న రైతులు, కౌలు రైతులకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని పలువురు రైతులు వేడుకొంటున్నారు . ఇట్టి విషయంపై తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాతా సుధాకర్, కొత్త కాచారం రైతులలు కలిసి స్థానిక వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే ఎమ్మెల్యే వీడియో ఫోన్లో మాట్లాడి నెలకొరిగిన మొక్కజొన్న చేనును పరిశీలించి, వివరాలు తెలుసుకొని, అధైర్యపడొద్దు, ప్రభుత్వం తరుపున రైతులకు తగిన న్యాయం జరిగేలా ఆదుకుంటామని ధైర్యం చెప్పినారు. ఇట్టి వర్షానికి మొక్కజొన్న పంట నష్టం జరిగిన కొన్ని గ్రామాల పంట పొలాలకు స్థానిక మండల వ్యవసాయ అధికారి బాలాజీ మంగళవారం స్వయంగా వెళ్లి, పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇంకా రెండురోజులు వర్షాలు పడే అవకాశం ఉందని,వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ రైతులు ప్రమత్తంగా ఉండాలని కోరినారు.




## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర...

**సత్తుపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో కొలువై ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సండ్ర వెంకట వీరయ్యకి ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాన్ని అందజేసి ఆశీర్వదించారు. ద్రోణంరాజు మల్లికార్జున



శర్మ, ఆలయ కమిటీ బాధ్యులతో పాటు సత్తుపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే...

### - మాజీ ఎమ్మెల్యే సండ్ర..

**సత్తుపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో ఈసారి జరిగే ఎన్నికల్లో ప్రజలు పూర్తిస్థాయిలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జోష్యం చెప్పారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించిన ధైర్యంగా పోరాడి ఆరుగురు కౌన్సిలర్ అభ్యర్థులు గెలుపొందటం పట్ల ఈ సందర్భంగా కౌన్సిలర్లను మాజీ ఎమ్మెల్యే సండ్ర అభినందించారు. మంగళవారంలక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థుల అభినందన సభ ఏర్పాటు చేయగా హాజరైన సండ్ర పై విధంగా అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గతంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలు గుర్తించి అభ్యర్థులను గెలిపించినందుకు ఓటర్లకు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గెలిచిన కౌన్సిలర్లు ప్రజల మధ్య ఉండి వారి వారి వార్డుల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ మంచి నాయకులుగా గుర్తింపు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను ఆయన



కోరారు. అతి స్వల్ప ఓట్ల తేడాతోఓడిపోయిన అభ్యర్థులు నిరాశ చందకొండ ప్రజల కోసం మరింత కష్టపడి పనిచేయాలనిది రాబోయే కాలంలో మనమే అధికారంలోకి వస్తామని కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే సండ్రధైర్యం చెప్పారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూచంపూడి మహేష్, కొత్తూరు తులసి, వీరపనేని రాధిక బాబి, బెల్లంకొండ రాము, జాన్ మహమ్మద్ మీర్జా, జొన్నలగడ్డ లత లను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వర రావు, పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే రఫీ, మల్లూరు అంకం రాజు, .బిఆర్ఎస్ మండల యువ నాయకుడు వల్లభనేని పవన్, అమరవరపు కృష్ణారావు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

## సాగర్ కెనాల్ నుండి వృద్ధిరాలి మృతదేహం వెలికి తీసిన అన్నం

**ఖమ్మం అర్బన్,ఫిబ్రవరి24(ప్రభాతవార్త):**

ఖమ్మం రూరల్ మండలం తెల్లారిపల్లి వద్ద నిన్న సాగర్ కాలువలో పడి చనిపోయి మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మునిటి వద్ద సాగర కలవ బ్రిడ్జికి మృతదేహం చెత్తకుప్పలో తట్టుకొని ఉండగా ప్రజలు పోలీసువారికి సమాచారం ఇవ్వగా డయల్ హండ్రెడ్కి కాల్ చేయగా వెంటనే స్పందించిన పోలీసులు ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు బయటకు తీశారు.ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగరానికి చెందిన శ్రీమతి ఏటుకూరి కస్తూరమ్మ వయసు 70 సంవత్సరాలు ఒకగానే ఒక కొడుకు వెంకటేశ్వరరావు 10 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా కోడలు మనవడు మనవరాలు దగ్గర ఉంటూ ఇటీవల అనారోగ్యానికి గురై తీవ్ర మనోవేదన చెంది రూరల్ మండలం తెల్లారిపల్లి వద్ద నిన్న కాలుజారి సాగర్ కాలువలో




పడి చనిపోయినది.అన్నం శ్రీనివాసరావు పోలీసులు కుటుంబ సభ్యుల సమక్షంలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహానికి చెవులకున్న బంగారు దిద్దులను తీసి కుటుంబ సభ్యులైన కోడలికి ఇచ్చిన అన్నం పౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాపం.... సంచార జీవనం

### - "కమ్మరి" వృత్తితో జీవన ప్రయాణం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:**

ఆకలి..సరిహద్దులు దాటేలా చేస్తోంది... కాలే కడుపులతో చంటి పిల్లలను సంకనేసుకుని ఆకలి తీర్చుకునేందుకు ఊరు గాని ఊళ్ళ వైపు పయనవుతున్నారు. అలా ఏ ఊరికి వెళ్తున్నామనే విషయం వారికే తెలియదు. కానీ "కమ్మరి" వృత్తి మాత్రం అభాగ్యుల ఆకలి తీర్చుతోంది. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి బయలుదేరిన సంచార జీవుల పయనం తెలంగాణ రాష్ట్రంలో మారుమూల పల్లెలను దాటుకుంటూ పజనమిస్తోంది. యాంత్రీకరణ విప్లవం కారణంగా ఇప్పటికే వ్యవసాయం మరియు గృహాల్లో అవసరమయ్యే పనిముట్లు పల్లెల్లో తయారు చేసేవారు లేకుండా పోయారు. ఇదే తరుణంలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సంచార జీవులు కమ్మరి వృత్తిని నమ్ముకొని రోజుకో పల్లెకు వెళ్తూ రోడ్డు పక్కనే నివాసం ఉంటున్నారు. ఇనుమును వేడి చేసి, సుత్తెతో బాదుతూ వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు, గృహ అవసరాలకు కావలసిన ఇనుప వస్తువులను తయారు చేస్తున్నారు. కొడవళ్ళు, గునపాలు, పారలు, కత్తిపీటలు వంటి వాటితో పాటు పంచాయతీ కార్మికులు వినియోగించే వివిధ రకాల ఇనుప వస్తువులు తయారు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. పల్లెల్లో రోడ్డు పక్కనే ఉంటున్న వీరు తెల్లారంగనే కొలిమి ఏర్పాటు చేస్తారు. కణకణ మండే



నిప్పులపై ఇనుమును వేడి చేసి పెద్ద సుత్తితో బాదుతూ అవసరమైన ఆకారంలో వస్తువును తయారు చేస్తున్నారు. తక్కువ ధరలో తమ అవసరాల కోసం పనిముట్లు ఊర్లోనే తయారు చేస్తుండటంతో స్థానికులు కొనుగోలు చేస్తున్నారు. ఈ కమ్మరి పనిలో ఆడ,మగ తేడా లేకుండా వయసు మళ్ళిన వారు సైతం కొలిమి వద్ద పనులు చేస్తూ పిల్లాజెల్లాతో జీవనం సాగిస్తున్నారు. సంచార జీవులైన వీరు రోజుకో మారుమూల గ్రామంలో పనులు చేస్తూ సందడి చేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే మండలంలోని కరివారిగూడెం గ్రామం కూడలిలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రెండు కుటుంబాలు కమ్మరి పనులు చేస్తుండటంతో రైతులు వ్యవసాయ కూలీలు వారి వద్ద గుమికూడటం గమనార్హం.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**టేకులపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఓ ప్రకటనలో తెలిపారు ఉదయం 9 గంటల నుండి మొదలై 12 గంటలకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు కావున ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు పరీక్షలకు హాజరై ఎలాంటి ఒత్తిడి కి లోను కాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి కాలేజీకి మంచి పేరు తేవాలని అన్నారు కావున పోటీ పరీక్షలకు ఎగ్జామ్ రాసే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

## ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంలోని లలిత కుమారి హాస్పిటల్ రోడ్లో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద విజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఎమ్మెల్యేకు సాదర పూర్వకంగా స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయంలో కమిటీ వారు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాదాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు చేతుల మీదుగా ప్రారంభించగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఆకటి బాబురావు మంగతాయారు కుమార్తె వధువు మానస ను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. అదేవిధంగా లలిత్ కుమార్ హాస్పిటల్ రోడ్ లో డిఎన్ చారి కి ఇటీవల గుండెకు సంబంధించిన స్టంట్ వేయటంతో ఆయన స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆయన్ని పరామర్శించిఆరోగ్య విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్, ఎండి రెహానా బేగం కమల్ పాషా, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాది చెన్నారావు, కౌన్సిలర్స్ వీరివాడ అపర్ణ భూషణం, అఖిమ, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుండ్ల కృష్ణయ్య, నాగళ్ళ నాగేశ్వరరావు, నాగళ్ళ ప్రసాదు, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైలు మార్గం ద్వారా రోజు 38, వేల టన్నులు రవాణా చేయండి...

### - సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు...

**సత్తుపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని జేవిఆర్ఓసి, కిష్టారం ఓసీల, బొగ్గు గనుల నుండి ఉత్పత్తి అవుతున్న బొగ్గు ప్రతిరోజు రైలు ద్వారా 38 వేల టన్నులు రైలు మార్గం ద్వారా, 16 వేల టన్నులు ఆర్ సి హెచ్ పి కి ట్రాన్స్పోర్ట్ చేసేటట్లు ప్రణాళికలు చేసుకోవాల్సిందిగా అధికారులకు సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కె వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ (సిపిపి )మనోహర్ లు సూచించారు. సత్తుపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారంకార్యాలయంలో సత్తుపల్లి ఏరియాలోని అన్ని ప్రాజెక్టుల్లో పని చేస్తున్న అధికారులతో డైరెక్టర్ వెంకటేశ్వర్లు (పి అండ్ పి) సమావేశం ఏర్పాటు చేశారు. బొగ్గు నాణ్యత, ఉత్పత్తి పెంపొందించుటకు ఏరియా పరిధిలోని అన్ని ప్రాజెక్టు లకు చెందిన అధికారులకు సూచనలు సలహాలను డైరెక్టర్ వెంకటేశ్వర్లుఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్వాలిటీ జనరల్ మేనేజర్ జెవి రమణ, ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్, జె.వి.ఆర్, కిష్టారం, ప్రాజెక్ట్ అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాద్, ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ, ఎస్ ఓ ఎమ్ బి రాజేశ్వరరావు కిష్టారం ఓసి మేనేజర్ బుడగం రామకృష్ణ, పలువురు అధికారులు హాజరైనవారిలో ఉన్నారు.



# దిశ కమిటీ సభ్యురాలిగా సర్పంచ్ హేమలత



కారేపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని చందం లా సర్పంచిగా ఎన్నికైన స్వల్ప వ్యవధిలోని గ్రామీణాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తిస్తూ జిల్లా దిశ కమిటీ సభ్యురాలుగా పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలతకు అరుదైన గౌరవం దక్కింది. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో హేమలత బాలాజీ గెలుపొందారు. పదవి చేపట్టినప్పటి నుండి గ్రామపంచాయతీ లో తాగునీటి సదుపాయం, రహదారుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించారు. సర్పంచ్ నాయకత్వంలో గ్రామంలో పలు అభివృద్ధి పనులువేగవంతమయ్యాయి. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొనిపరిష్కరించడంలో ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. జిల్లా దిశ కమిటీలో సభ్యురాలిగా ఆమె ఎంపిక కావడం ద్వారా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సమస్యలను జిల్లా స్థాయిలో ప్రస్తావించే అవకాశం అదుపులోకి లభించిందన్నారు. గ్రామ అభివృద్ధికి మరింత నిధులు, పథకాలు అందే అవకాశముంది. గ్రామ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు మరింత కృషి చేస్తారని తెలిపారు. అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ గౌరవం ఆమెకే కాకుండా గ్రామపంచాయతీకి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.




# వైరాలో రూ.67. 20 లక్షలు విలువ చేసే గంజాయి




వైరా టౌన్ ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)

వైరాలోని ఐఎంఎల్ డిపో ఏదురుగా జాతీయ ప్రధాన రహదారిపై మంగళవారం ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు సుమారు రూ. 67.20 లక్షలు విలువ చేసే గంజాయిని పట్టుకున్నారు. 101.5 కిలోల ఎండు గంజాయి తో పాటు 2.7 కిలోల హషీష్ ఆయిల్ ను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర ఎన్ ఫోర్స్ మెంట్ జాయింట్ కమిషనర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ సిహెచ్ శ్రీహరిరావు, సిబ్బంది మంగళవారం వైరాలోని ఐఎంఎల్ డిపో ఏదురుగా జాతీయ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా హెచ్ ఆర్ 07 ఎన్ 6184 నెంబర్ గల మారుతి కారును అధికారులు పరిశీలించగా.. ఆ కారులో 101.5 కేజీల ఎండు గంజాయి తో పాటు 2.7 కేజీల హాషీష్ ఆయిల్ లభ్యమైంది. వీటి విలువ సుమారు రూ.67.20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్ కు చెందిన మహమ్మద్ అస్లామ్ ఒడిశా రాష్ట్రం కలిమెల నుంచి హైదరాబాద్ కు ఎండు గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నట్లు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల విచారణలో తేలింది. పట్టుబడిన గంజాయి తో పాటు హాషీష్ ఆయిల్, గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న మారుతి కారును, రవాణా దారుడు మహమ్మద్ అస్లామ్ తో పాటు అతని సెల్ ఫోన్ ను వైరా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అప్పగించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా సంబంధించిన సమాచారం తెలిసిన వారు 18004252523 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్ళు ఎంఎ కరీం, బాలు, కానిస్టేబుళ్ళు సుధీర్, వెంకట్, హరీష్, వీరబాబు, హనుమంతరావు, విజయ్, ఉపేందర్ పాల్గొన్నారు.

# హద్దులు దాటిన కాంట్రాక్టర్ టిప్పర్ను స్వాధీనం చేసుకున్న అటవీ శా ఖ



కారేపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామ సమీపంలో గోడౌన్ నిర్మాణానికి పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ అటవీ శాఖ భూమి హద్దులు దాటి తవ్వకాలు చేస్తున్న క్రమంలో మట్టితో లోడులో ఉన్న టిప్పర్ను స్వాధీనం చేసుకొని వాహన రక్షణ కోసం పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వం గోడౌన్ నిర్మాణానికి పది ఎకరాల భూమిని గుట్ట కింద గుంపు గ్రామ సమీపంలో కేటాయించారు. అయితే సంబంధిత కాంట్రాక్టర్ ఆ భూమి నందు నిర్మాణ పనులు చేపట్టారు. అయితే ఇటీవల డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ సింగ్ ఈ ప్రాంతానికి వచ్చి అటవీ భూమికి సంబంధించిన హద్దుల్లో ఫినిషింగ్ ఏర్పాటు చేసే విషయంలో అటవీ సిబ్బంది స్థలాన్ని చూపెట్టారు. కాగా కాగా సంబంధిత కాంట్రాక్టర్ సుమారు నాలుగు మీటర్ల దాటి మట్టి త్రవ్వకాలు చేపట్టిన క్రమంలో మంగళవారం అటవీ సిబ్బంది లోడుతో ఉన్న టిప్పర్ను స్వాధీనం చేసుకొని స్థానిక కారేపల్లి పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చారు. ఈ విషయమై ఎఫ్ఆర్ఓ ను వివరణ అడగ్గా ఫారెస్ట్ కు సంబంధించిన భూమిలో త్రవ్వకాలు జరుపుతుండగా బీట్ ఆఫీసర్ ఉష సిబ్బందితో కలిసి టిప్పర్ను స్వాధీనం చేసుకొని రక్షణ నిమిత్తం పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు తెలిపారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

వెలుగుమట్ల పరిధిలో పేదల గుడిసెల కూల్చివేతలను వెంటనే నిలిపివేసి, అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని బిజెపి పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లిలో స్థానిక విలేకరులతో నున్నా రవికుమార్ మాట్లాడుతూ పేదల గుడిసెల కూల్చివేత కు కాంగ్రెస్ ,బిఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు కుమ్మక్కై పేద ప్రజలను నమ్మించి మోసం చేసిన ఈ సంఘటను



ఆయన తీవ్రంగా ఖండించారు. వెలుగుమట్ల పరిధిలో ఉన్న 62 ఎకరాల భూదాన్ భూముల్లో పేద ప్రజలు పదేళ్లుగా నివసిస్తున్న సుమారు 1000 కుటుంబాలకు పట్టాలి ఇప్పిస్తామని చెప్పి అనేక మంది అమాయక ప్రజల దగ్గర లక్షలాది రూపాయలు బిఆర్ఎస్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేద ప్రజలను దోచుకొని మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఈరోజు వేలాది మంది పోలీసులతో దాడి చేసి, జేసీబీల సహాయంతో గుడిసెలను కూల్చివేయడం అమానుషమని ఆయన అన్నారు. కనీసం సామాన్లు తీసుకునే అవకాశం కూడా వారికి ఇవ్వకుండా అతిక్రూరంగా ,ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరించారని ఆయన అన్నారు. పేద ప్రజలకు న్యాయం చేసేందుకు బిజెపి అండగా ఉండి పోరాడుతుందని తెలిపారు. అధికారంతో విర్రవీగుతు న్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# వెలుగుమట్ల భూములు పేదలకు దక్కాలి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 24(ప్రభాత వార్త)



ఖమ్మం జిల్లాలోని ఖమ్మం నగరంలో వెలుగుమట్ల పార్కు ప్రాంతాల్లో గత 15 సంవత్సరాల నుంచి నివసిస్తున్న ప్రజలను ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ఇల్లు కూల చేస్తూ ప్రభుత్వ అధికారులను, పోలీసు బలగాలను అడ్డం పెట్టుకొని బయటికి పంపిస్తున్న పరిస్థితి ఖమ్మం జిల్లాలో కనపడుతుంది. ప్రజా పాలన అంటే ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని కాపాడతానన్న రేవంత్ రెడ్డి ఎక్కడ కాపాడుతున్నారు దీనికి సమాధానం చెప్పాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్నదని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటిరమేష్ అన్నారు.

జిల్లాలో ఉన్న కమ్యూని స్టు పార్టీ నాయకులను పేదల పక్షాన నిలబడి గుడిసె లు వేపిస్తే వాటిని అధికారికంగా పేదలకు ఫలితాల్సిన ప్రభుత్వం నేడు దౌర్జన్యంగా భూములను వారు కట్టుకున్న ఇండ్లను కూల్చడమే కాకుండా అక్కడికి వెళ్లి సంఘీభావం తెలుపుతున్న కమ్యూనిస్టు నాయకులను అరెస్టులు చేయడం సరికాదనీ. వెంటనే వాళ్ళకి ఇల్లులు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని పేద ప్రజలు నివసిస్తున్న గుడిసెలను వారికి కేటాయించాలని వారి డిమాండ్ చేశారు. తక్షణమే పోలీసు బలగాలు ప్రభుత్వ అధికారులు ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్లి వారికి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# భైరవునిపల్లి గ్రామంలో టీబి పరీక్షలు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

టీబీ రహిత తెలంగాణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ వి.సుబ్బారావు వెల్లడించారు. మంగళవారం భైరవునిపల్లి గ్రామం నందు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిభిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి లేకుండా చేయాలని చెప్పారు. అందుకు ప్రతీ ఒక్కరూ టీబీ పై విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. క్షయ వ్యాధి పై ప్రతీ ఒక్కరికి . అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రోగులకు ఉచితంగా ముందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్రమం తప్పకుండా వాడితే వ్యాధి నివారించవచ్చునని అన్నారు. జిల్లాలో పూర్తిగా క్షయ నివారణ కేంద్రంగా గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భైరవునిపల్లి గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణావు, మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రావణకుమార్, డాక్టర్ నన, ఎంపి హెచ్ఈఓలు బి. వీరన్న, పి.చంద్రశేఖరరావు, సీనియర్ టీబీ సూపర్వైజర్ ఎన్. దేవయ్య, ఉపసర్పంచ్ ఆలేటి మహేష్, పంచాయతీ కార్యదర్శి రవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు సహాయం చేయండి..

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 24(ప్రభాత వార్త)

నేటినుండి ఇంటర్ పరీక్షల జరుగుతున్న సందర్భంగా పరీక్షలు రాయటం కొరకు వెళ్లే విద్యార్థులకు లిఫ్ట్ ఇచ్చి సహాయం చేయాలని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కోరారు. సమయానికి వాహనాలు అందక దారిలో నడుచుకుంటూ వెళుతున్న విద్యార్థులకు లిఫ్ట్ ఇచ్చి వారు సమయానికి పరీక్ష హాలుకు చేరుకునే విధంగా సహకరించాలని వారు కోరారు. అలాగే పరీక్షకు వెళ్లే ప్రతి విద్యార్థి పరీక్షకు ఉపయోగపడే హాల్ టికెట్, పెన్సిల్, ఎరేజర్, షార్పెనర్, స్కేల్ వంటి ప్రాథమిక స్టేషనరీ వస్తువులను తీసుకెళ్లలని వారు సూచించారు. ప్రతిఒక్క విద్యార్థి మంచి ప్రతిభను కనబరిచి మంచి ఫలితాలు సాధించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి మార్చురీలో మృతదేహం,

కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం మద్దిగూడెం గ్రామ శివారులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై పి.శ్రీకాంత్, పోలీసులు మంగళవారం తెలిపారు. మృతదేహాన్ని అదేరోజు పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు తరలించ డం జరిగిందని తెలిపారు. అతని ఆచూకీ తెలియకపోవటంతో మృతదేహం మార్చు రీలోనే ఉన్నట్లు తెలిపారు. అతని ఆచూకీ తెలిసిన వారు 8712659144, 87126591 45 నెంబర్లకు ఫోన్ చేసి గాని, నేరుగా కామేపల్లి పోలీసుస్టేషన్ గాని వచ్చి సమా చారం తెలియజేసే సహకరించాలని వా రు కోరారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర్లు మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల కోసం నేలకొండపల్లి మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొత్తం 225 మంది విద్యార్థులు, సింగారెడ్డిపాలెం గురకుల పాఠశాల కేంద్రంలో 330 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈ కేంద్రాలలో సీసీ కెమేరాల నిఘాలో పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థుల నెంబర్లను కేటాయించారు. ఏర్పాట్లును స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు లో ఉందని పేర్కొన్నారు.

# చట్టపరమైన చర్యలకు మాకేం సంబంధం

- మహిళా ఉద్యోగినిని దుర్భాషలాడితే వత్తాసు పలకాలా..?
- తప్పుడు పనులు చేస్తూ అధికార పార్టీపై బురదజల్లుతారా..?
- బాధిత ఉద్యోగిని ఫిర్యాదు చేస్తే... కాంగ్రెస్‌పై నిందలా..?
- ప్రత్యక్ష వీడియోలు ఉన్నా సీపీఐ నేతలకు కనిపించట్లేదా?
- చేసేవి చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై విషం చిమ్మడం సీపీఐకే చెల్లింది..
- మీడియా సమావేశంలో ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :** అవుట్ సోర్సింగ్ హౌసింగ్ ఉద్యోగినిపై అమర్యాదగా... అనుచితంగా వ్యవహరిస్తూ... దుర్భాషలాడిన ఏదులాపురం మాజీ సర్పంచ్, సీపీఐ ఖమ్మం రూరల్ మండల నాయకులు చెరుకుపల్లి భాస్కర్ పై చట్టపరమైన చర్యలకు మాకు ఎలాంటి సంబంధం లేదని ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తప్పుడు పనులు చేస్తూ అధికార పార్టీపై బురదజల్లటం ఆ పార్టీ నాయకులకే చెల్లిందన్నారు. వరంగల్ క్రాస్ రోడ్డులోని 29వ వార్డులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. గృహ నిర్మాణ శాఖ ఉద్యోగ విధుల్లో భాగంగా సిబ్బందితోపాటు కలిసి వచ్చిన మహిళా ఉద్యోగినిని... వందలాదిమంది చూస్తుండగా చెరుకుపల్లి భాస్కర్ దుర్భాషలాడారని, ఇదే విషయమై ఆమె ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలతో సహా సోషల్ మీడియాలో తిరుగుతున్నా... స్థానిక సీపీఐ నాయకులు ఖిమసిపూసి మారేడు కాయ చేయాలనిఖి చూస్తుండటాన్ని తప్పుబట్టారు. జరిగిన ఘటనకు చింతించకుండా అధికార పార్టీ స్థానిక నాయకులపై అవాకులు చెవాకులు పేలుతుండటాన్ని ఖండించారు. మహిళా ఉద్యోగినిని దుర్భాషలాడితే... వత్తాసు పలకాలనే రీతిలో సీపీఐ నాయకులు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. చేసేవి చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై విషం చిమ్మడం సీపీఐ ఏదులాపురం నాయకుల కే చెల్లిందన్నారు. సీపీఐపై రాజకీయ కక్షలు పెట్టుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. జరిగిన ఘటనను వక్రీకరించే రీతిలో ఆ పార్టీ నాయకుల వ్యవహార శైలి ఉంది తప్ప... సోషల్ మీడియాలో వచ్చిన ఆ ఘటన వీడియోలు జనం చూశారు...దానిని సరిదిద్దు కోవాలనే ఇంగితం లేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఏదులాపురం సీపీఐ నాయకులు గుడ్డ కాల్చి మీదేసే ధోరణి మానుకొని..వాస్తవాలను గ్రహించి కాంగ్రెస్ మీద ఆరోపణలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, 29వ వార్డ్ కౌన్సెలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, వెంపటి సురేష్, ప్రధ్యుమ్న చారి, నూకల రామ్మోహన్ రెడ్డి, కె. శిరిషా రంజిత్ రెడ్డి, కళ్ళెం శేషిరెడ్డి, ఎర్ర శేఖర్ రెడ్డి, రామిశెట్టి రమేష్, అశోక్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు...

- పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు పూర్తిగా కల్పించాలి
- ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై కీలక ఆదేశాలు
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు
- ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటర్‌మీడియట్, పదో తరగతి (ఎస్ఎస్సి) పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో మంగళవారం రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రానా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య హైదరాబాద్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇంటర్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సీసీటీవీ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను చురుకుగా పనిచేయించేలా చర్యలు తీసుకోవాలని, చీఫ్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను కచ్చితంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాల బయట విద్యార్థులు, సిబ్బంది సౌకర్యార్థం క్లాస్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి సెక్షన్ ను అమలు చేయాలని అన్నారు. పరీక్షావ కేంద్రాల వద్ద అవసరమైన కిట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, అవసరమైన ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి నిరక్ష ్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు.

**– ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి..**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలో రేపటి నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 25, 2026 నుండి మార్చి 18, 2026 వరకు ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 18,685 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రపరిచే ప్రక్రియలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు కల్పించినట్లు తెలిపారు. మార్చి 14, 2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు నిర్వహించనున్న పదో తరగతి (శిశిది) పబ్లిక్ పరీక్షలకు అవసరమైన సదుపాయాల కల్పన కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సాధారణ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడనున్నాయని చెప్పారు. జిల్లాలో 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు నమోదు కాగా, మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయం, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విధుల్లో పాల్గొనే అధికారులు తప్పనిసరిగా తమ ఐడీ కార్డులు ధరించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు . సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో కి ఫోన్ లు మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు తీసుకు వెళ్లకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇంటర్, పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సమన్వయంతో, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడేట్ అధికారి వెంకటేశ్వర్లు ,వైద్య శాఖ అధికారి తుకారాం రాతోడ్, డి పి ఓ సుధీర్, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత, రవాణా శాఖ అధికారి, టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచనరాణి ,ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అకాల వర్షానికి ఆవిరైన అన్నదాతల ఆశలు....



- తడిసి ముద్దయిన ఎర్ర బంగారం...
- నేలమట్టమైన మొక్కజొన్న....
- ఆందోళనలో అన్నదాతలు....

**చంద్రుగొండ ప్రభాతవార్త :** మండలంలో సోమవారం అర్ధరాత్రి అకాల వర్షానికి అన్నదాతల ఆశలన్నీ ఆవిరీయినాయి మంగళవారం ఉదయాన్నే మండలంలో ఎక్కడ చూసినా తడిసిన ఎర్ర బంగారాన్ని ఆరబోస్తూ ఉరుకుల పరుగులతో తడిసిన మిర్చిని కూలీలతో పట్టాలపై ఆరబోస్తున్నాఅన్నదాతలు దర్శనమిస్తున్నారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కాస్త రేటు ఉండడంతో అన్నదాతలు అప్పులకు గురి కాకుండా పెట్టుబడులు అయినా వస్తాయన్న ఆశతో. ఆరుగాలం నుండి ఎదురుచూస్తున్న అన్నదాతలకు అర్ధరాత్రి వచ్చిన భారీ వర్షానికి కల్లాలపై ఆరబోసిన మిర్చి అంత తడవడంతో ఆందోళనకు గురైనారు. మండలంలో మిర్చి కోతలు మొదలై నెల రోజులు కావస్తున్న వి దాదాపు మిర్చి తోటలన్నీ మొదటి కోత కోసి కల్లాలపై మిర్చి రాసులు ఉన్నాయి కొందరు రైతులు అమ్ముకొనగా ఎక్కువ శాతం కల్లాలపైనే మిర్చి రాసులు ఉన్నాయి అందులో ఎక్కువ శాతం గానుగపాడు పోకల గూడెం మంగయ్య బంజర్ రావికంపాడు తో పాటు మరికొన్ని గ్రామాలలో మిర్చి తోటలను వలస కూలీలతో కోయిస్తున్నారు మరి ముఖ్యంగా గానుగాపాడు గ్రామంలో యువరైతు మాజీసొసైటీ చైర్మన్ చెవుల చంద్రావు కు చెందిన 100 క్వింటాలకు పైగా మిర్చి రాసి పోసి అమ్మేందుకు సిద్ధంగా ఉన్నాయి అదే గ్రామానికి చెందిన చెరుకూరి కిరణ్, మరియు చెరుకూరి సత్యనారాయణ కుచెందిన సుమారు 100 కింటాలకు పైగా మిర్చి పట్టాలపైనే ఆరబోసి ఉండగా అర్ధరాత్రి వచ్చిన అకాల వర్షానికి ఆరబోసిన మిర్చితడిసి ముద్దయినాయి అర్ధరాత్రి కావడందానికి తోడుగా విద్యుత్ కూడా లేకపోవడంతో వర్షానికి మిర్చి తడుస్తున్న చేసేదేమీ లేక వానలోనే నిలబడి చూస్తూ ఉన్నట్లు కిరణ్ సత్యనారాయణ తెలిపారు ఇకపోతే మండలంలో మొక్కజొన్న వందల ఎకరాలలో రైతులు సాగు చేయగా అవి కూడా కంకి దశకు రావడంతో ఈదురుగాలులకు అవి కూడా కొన్ని ఎకరాలు నేలమట్టం అయినట్లు తెలుస్తుంది అర్ధరాత్రి వచ్చిన అకాల వర్షానికి అన్నదాతలు అందరూ ఆగమై ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం అన్నదాతలను ఆదుకోవాలని వారు కోరినారు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు కనీసం మిర్చికి కింటాకు25 వేల రూపాయలకుతగ్గకుండా రేటు ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని అన్నదాతలు వేడుకున్నారు.

- అర్ధరాత్రి వచ్చిన వానకు ఆందోళనకు గురయ్యాను
- యువరైతు మరియు సొసైటీ మాజీ చైర్మన్ చెవుల చంద్రావు



గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మిర్చి పంట నాకు పర్వాలేదు మొదటి కోత గాను 100 క్వింటాలకు పైగా కోసి అమ్మిఅందుకు గత రెండు రోజుల క్రితమే రాసి పట్టాలు కప్పడంతో పంటలను కాపాడుకోగలిగాను ఈ వాన ఏదో రెండు రోజుల క్రితం వస్తే నేను తీవ్రంగా నష్టపోయే వాడినని అన్నారు ఏది ఏమైనా అర్ధరాత్రి వచ్చిన వాన అన్నదాతలందరనీ ఆందోళనను కలిగించింది అన్నారు.

- కళ్ళ ముందే పంట తడుస్తున్న ఏమి చేయలేకపోయాను: రైతు కిరణ్



5 ఎకరాలలో మిర్చిని ఐదు లక్షల పైగా పెట్టుబడి పెట్టి సాగు చేశాను లాభాలు రాకపోయినా నష్టాలు రాకుండా పంట పండింది అనుకున్న తీరా మిర్చిని కూలీలతో కోయించి కల్లాలపై ఆరా పోయిస్తే అర్ధరాత్రి వచ్చిన వానకు తడిసి పోయినాయి రాత్రివేళ కావటంతో చేసేది ఏమీ లేక అదే వానలో నిలబడి ఉన్నాం ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని వేడుకున్నాడు.

- అర్ధరాత్రి వాన వస్తుంది అనుకోలే
- రైతు చెరుకూరి సత్యనారాయణ



గత రెండు మూడు రోజుల నుండి వర్షాలు వస్తాయి అని వార్తలు వస్తున్నాయి కానీ అప్పటికే సగం తోట కోయించగాఈ రెండు మూడు రోజుల ఎవదిలోనూ మొత్తం మిర్చి కోయడం పూర్తి కావడంతో పట్టాలపై ఆరబోసి ఉంచాను తీరా అర్ధరాత్రి వచ్చిన వానకు మిర్చి మొత్తం తడిసిపోయినాయి మంగళవారం ఉదయం కూలీలతో మరో పట్టాలపై ఆరబోస్తున్నామని తెలిపారు.

# విద్యారంగ సమస్యలపై నిరసన కార్యక్రమాలను చేపట్టాలి

- టిపిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు
- గిరిజన సంక్షేమ హాస్టల్స్ ఆశ్రమపాఠశాలలుగా మార్చాలి
- పండిట్స్ పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి
- సిఆర్టిలను డైలీ వేజెస్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి
- ఈనెల 26న విద్యారంగ సమస్యలపై ఐటీడీఏ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన తప్పనిసరి



**ఆళ్లపల్లి 24 ఫిబ్రవరి ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ విద్యారంగా ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత సంవత్సరం నుండి ఎన్నో కార్యాలయాలు చుట్టూ మంత్రులు చుట్టూ తిరిగిన ఆశ్రమ పాఠశాలల ముందు నిరసన కార్యక్రమాలు ప్రదర్శనలు నిర్వహించినప్పటికీ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై పరిష్కరించకపోవడంతో కారణమేమిటని టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అనంతోగు బాలికల ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ విద్యారంగా ఉపాధ్యాయుల ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని గత సంవత్సరం అక్టోబర్ నెల చివరి వారంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఈనెల 15న భద్రాచలం గౌరవ గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి విద్యారంగ సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఫలితం లేదని గత సంవత్సరం నవంబర్ నెలలో 12, 13 తారీకులలో రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశ పోరాటంలో భాగంగా అన్ని గిరిజన సంక్షేమ శాఖల ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహించినప్పటికీ సమస్యలను పరిష్కరించకపోవడం పై కారణాలేమిటోనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. గిరిజన ఉపాధ్యాయ రంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగా ఉన్నదని విద్యారంగ సమస్యలు పై అధికారుల దృష్టికి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ప్రదర్శనలు చేసిన పట్టించుకునే నాథుడే కరివేయ్యారని ఇక మాకు పోరాటాలే శరణ్యమా లేదా మా ఉపాధ్యాయుల సమస్యలపరిష్కారాల కోసం పోరాటాలు చేసే పరిస్థితికి ప్రభుత్వం మమ్మల్ని తీసుకువచ్చే పరిస్థితి చేస్తుందని పోరాటాలు చేస్తేనే మా హక్కులు సమస్యలు తీరుతాయని ఇక తప్పే పరిస్థితి లేదని వారన్నారు.ఇంతవరకు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయకపోవడం చర్చలు పెట్టకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఇక రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులకు మెమోరాండం సమర్పించడం జరుగుతుందని ఉద్యమాలు మాకు కొత్త ఏమీ కావని ఆ సమస్యలు పరిష్కరించే వరకు మేము వెనకంజవేసేది లేదని మార్చి 10వ తారీఖున కూడా హైదరాబాద్ గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన జరుగుతుందని తక్షణమే గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో భాషా పండితులు పోస్టులను వెంటనే అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు ఇవ్వాలని పిఆర్ టి లను డైలీ వేజ్ వర్కర్లకు మినిమం టైం స్కేల్ ఇచ్చి వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. వారికి ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించే విధంగా చూడాలని జీవో 317అలాకేషన్లలో స్థానికత కోల్పోయిన వారికి షరతులతో కూడిన డిప్రెషన్లకు కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలోని ఖాళీలను పరిగణించాలని అన్ని కన్వర్టెడ్ చేయాలని పాఠశాలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని అన్ని ప్రాథమిక పాఠశాలను పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని సర్వీస్ పర్సన్లను నియమించాలని ఆశ్రమ ఉన్నత పాఠశాలల అన్ని గ్రాంట్లను తక్షణమే విడుదల చేయాలని గిరిజన సంక్షేమ శాఖలో కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి ఉపాధ్యాయులకు గ్రేడ్ వన్ ఎచ్డబ్ల్యూ ఓ ఏటీడీఓ డీటీడీవో డిడిలుగా ప్రమోషన్లలో అవకాశాలు కల్పించాలని అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలకు హెచ్డబ్ల్యూ ఓ మంజూరు చేయాలని అన్ని వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలో కన్వర్ట్ చేయాలని అన్ని జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన పర్యవేక్షణ మరియు అకాడమిక్ విధానం అమలు చేయాలని గిరిజన సంక్షేమ శాఖలో ప్రత్యేక పిఆర్టిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేనియెడల మళ్లీ రెండో దశలో ఉపాధ్యాయుల సమస్యల కోసం పరిష్కరించే వరకు మా పోరాటాలు మా నిరసనలు మా ప్రదర్శనలు ఆగవని వారన్నారు. ఈనెల 26నే ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం ఎదుట నిరసనల ప్రదర్శనలే కాకుండా మార్చి 10వ తారీఖున హైదరాబాద్ కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయని ఈ ప్రదర్శనలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సి ఆర్ టి లు డైలీ వేజెస్ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రమ్మ, కృష్ణ సాంబశివరావు, లక్షి ్మ, రాంబాబు, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. మిర్చి రైతుకు కష్టం, నష్టం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:**

రెండు, మూడేళ్లుగా మిర్చి రైతులు వరుసగా కష్ట,నష్టాలను అనుభవిస్తున్నారు. వాతావరణం అనుకూలించక, మార్కెట్లో ధర లభించక పలు కారణాల చేత మిర్చి పంటను నమ్ముకుని సాగు చేసిన రైతాంగం ఇబ్బందుల పాలవుతోంది. సోమవారం అర్ధరాత్రి అకాల వర్షానికి కల్లాల్లో ఆరబోసిన మిరపకాయలు తడిసి పోవడంతో రైతులు అల్లాడిపోతున్నారు. గత రెండేళ్లుగా వరుసగా మిర్చి పంట సాగు చేసిన రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోవడంతో ఈ ఏడాది సాగు గణనీయంగా తగ్గింది. అంతేగాక మిరప సాగు ప్రారంభం నుంచి భారీ వర్షాలతో తెగుళ్ల వ్యాప్తి అధికమైంది. వైరస్ కారణంగా కొన్ని తోటల్లో మొక్కలు చనిపోవడంతో అర్థాంతరంగా పచ్చని పైర్లను తొలగించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేశారు. దీని కారణంగా చాలామంది రైతులు సాగు ప్రారంభంలోనే నష్టపోవాల్సి వచ్చింది. అంతేగాక పంట ఆశించిన స్థాయిలో దిగుబడి కూడా ప్రస్తుతం వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ప్రస్తుత తరుణంలో తొలి విడతలో వచ్చిన



కాయలను కోసి రైతులు కల్లాల్లో ఆరబోశారు. ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి కల్లాల్లో ఉన్న కాయలు తడిసిపోయాయి. తెల్లారంగనే మిర్చి రైతులు మిరపకల్లాల బాట పట్టారు. కల్లాల్లో ప్లాస్టిక్ పరదాలపై ఆరబోసిన చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. అకాల వర్షం కారణంగా కష్టంతో పాటు నష్టం కూడా జరిగే అవకాశం ఉండటంతో రైతులు బిక్కమొహం వేస్తున్నారు.

# కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం

- ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్
- చైర్ పర్సన్, వైస్ చైర్మన్లను సన్మానించిన వాటర్ సెక్షన్ కార్మికులు



**ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఇల్లందు మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులు, వైస్ చైర్మన్ పెండేల రాజు, శ్రీ హరివాసం రియల్ ఎస్టేట్ చైర్మన్ పెండెల హరికృష్ణ లను మంగళవారం ఇల్లందు మున్సిపాలిటీ వాటర్ సెక్షన్‌లో పనిచేస్తున్న కార్మికులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో వాటర్ సెక్షన్ కార్మికుల పాత్ర అత్యంత కీలకమన్నారు. పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా నిరంతరం, నాణ్యతతో అందించడం ఒక పెద్ద బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు తన విధిని నిబద్ధతతో నిర్వర్తిస్తూ మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి నీటి సరఫరా అందించాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. కార్మికులకు ప్రభుత్వం, మున్సిపాలిటీ ద్వారా అందే అన్ని రకాల ప్రయోజనాలు (బెనిఫిట్స్) సమయానికి అందేలా పాలకవర్గం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమమే తమ లక్ష ్యమని, వారి సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- చీఫ్ సూపరింటెండెంట్ పద్మజ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:**



నేటి నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ పద్మజ మంగళవారం తెలిపారు. మండలంలోని సాధన జూనియర్ కళాశాల, కస్తూరిబా విద్యాలయంలో చదువుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించేందుకు కస్తూరిబా విద్యాలయంలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం మొదటి సంవత్సరం విద్యార్థులు 123 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 147 మంది పరీక్షలు రాయనున్నారని, పరీక్ష నిర్వహణ కోసం ఆరుగురు ఇన్విజిలేటర్లు ఉండగా, సిట్టింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

# రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్

- త్వరితగతిన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు: ఎస్ఈ

**కొత్తగూడెం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష ్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులు గరిష్ట స్థాయిలో మంజూరు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం పరిధిలో డిసెంబర్ నెల నుండి ఇప్పటివరకు మొత్తం 1038 వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. పంటల కోత కాలం ముగియడంతో, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యుద్ధ ప్రాతిపదికన అత్యధిక సంఖ్యలో సర్వీసులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కొత్త వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో వేగం కొనసాగుతుందని ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మరియు ఇతర అవసరమైన మెటీరియల్ సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అధికారుల సమన్వయం మరియు సత్వర చర్యల ఫలితంగా సర్వీసుల మంజూరు ప్రక్రియ వేగవంతమైందని సూపరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు.

# మణుగూరులో పర్యటించిన డీఏవో బాబురావు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:**



మణుగూరు మండలంలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి (డీ ఏ వో) వేల్పుల బాబురావు పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా మణుగూరు (పిఎసిఎస్ )ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని సందర్శించి, అక్కడ ఉన్న రైతులతో ముఖాముఖి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తీసుకొచ్చి అమలు చేస్తున్నటువంటి ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు ఎరువులు డైరెక్ట్ గా బుక్ చేసుకొని పొందుతున్నారు. గతంలో యూరియా కావాలనుకుంటే రైతులు ప్రైవేట్ దుకాణలకు కు గాని సొసైటీస్ కానీ నేరుగా వచ్చి ముఖాముఖి మాట్లాడి ఉన్నదా లేదా అని అడిగి తెలుసుకుని, ఒకవేళ లేదు అని అంటే కొంచెం నిరుత్సాహ పడేవారని అన్నారు. ఇప్పుడు పంట పొలాలలో ఎరువు పడాలి అంటే, డైరెక్ట్ గా ఇంట్లో ఉండి యూరియా బుకింగ్ చేసుకుంటున్నారు. శ్రమ,సమయం వృధా కాకుండా సులభతరం అయిందని పేర్కొన్నారు. అదే విధంగా జిల్లాలో 24320 మంది రైతులు 142320 యూరియా బస్థాలను యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకొని తీసుకున్నారని అన్నారు. పట్టాదార్ పాసుబుక్ లేని రైతులు 3240 మంది రైతులు 11000 యూరియా బస్థాలను యాప్ ద్వారా బుక్ చేసుకొని తీసుకున్నారని అన్నారు. కౌలు రైతులు 360 మంది 1450 బస్తాలను యాప్ ద్వారా పొందారని తెలిపారు. మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు, మణుగూరు మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష ్మణరావు సొసైటీ సీఈఓ సునీల్ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు